జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 12 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :179 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ప్రదోష వ్రతం, మాస శివరాత్రి, సూర్యోదయం: 5:33 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 4:01 । చంద్రాస్తమయం: 4:35 తిథి: బహుళ త్రయోదశి రా. 8:57 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: రోహిణి ఉ. 7:04 వరకు, తదుపరి మృగశిర తే. 5:24 వరకు, తదుపరి ఆరుద్ర యోగం: వృద్ధి రా. 8:04 వరకు, తదుపరి ధ్రువ కరణం: గరజి ఉ. 10:11 వరకు, తదుపరి వణిజ రా. 8:57 వరకు, తదుపరి భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య
# శతాబ్దపు క్రీడా సంబంధాలు

- క్రీడలు దేశాల మధ్య శక్తిమంతమైన వారధిగా పనిచేస్తాయన్న ప్రధాని మోదీ
- న్యూజిలాండ్‌తో శతాబ్దపు క్రీడా సంబంధాలను గుర్తు చేసుకున్న ప్రధాని
- ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో కలిసి స్పోర్టింగ్ షోకేస్‌లో పాల్గొన్న మోదీ
- ఆస్ట్రేలియాతోనూ క్రీడా సహకారం కోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్ ప్రారంభం



## ముంబయిలో పవన్ కల్యాణ్‌కు
# శస్త్రచికిత్స విజయవంతం

- త్వరగా కోలుకోవాలని సీఎం, లోకేశ్ ఆకాంక్ష
- ముంబయిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆపరేషన్
- కుడి భుజానికి మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్స
- ఆపరేషన్ రూమ్ నుంచి రికవరీ గదికి తరలింపు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. శనివారం ముంబయిలోని ఓ ఆస్పత్రిలో ఆయనకు వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయనను ఆపరేషన్ రూమ్ నుంచి రికవరీ రూమ్‌కు తరలించినట్లు వైద్య బృందం వెల్లడించింది. పవన్ కల్యాణ్ గత కొంతకాలంగా భుజాల నొప్పితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయనకు వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు. ఆయన రెండు భుజాలకు 'రొటేటర్ కఫ్' గాయాలు ఉన్నట్లు గుర్తించారు. కండరాలు పూర్తిగా చిట్లిపోయాయని నిర్ధారించారు. దీంతో - మిగతా3లో


## జనాభా నియంత్రణ కాదు
# సంరక్షణే ముఖ్యం



- పిల్లలే మన సంపదని, పెద్ద కుటుంబాలే శ్రీరామరక్ష
- విజయవాడ ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- దక్షిణాదిలో పడిపోతున్న ఫెర్టిలిటీ రేటు, మైక్రో ఫ్యామిలీల ఆలోచన ప్రమాదకరమన్న చంద్రబాబు
- కొన్ని దేశాలతోపాటు భారత్‌లో దక్షిణాదిలోనూ జనాభా గణనీయంగా తగ్గిపోతోంది
- మన అభివృద్ధి సమతుల్యం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకం

**అమరావతి**

పిల్లలే మన సంపదని, పెద్ద కుటుంబాలే శ్రీరామరక్షని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. మారిన పరిస్థితుల ప్రకారం జనాభా నియంత్రణ కాదు, జనాభా సంరక్షణే ముఖ్యమని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని దేశాలతోపాటు భారత్‌లో దక్షిణాదిలోనూ జనాభా గణనీయంగా తగ్గిపోతోందని గుర్తు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇకనైనా మేలకోవడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. మన అభివృద్ధి సమతుల్యం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకమని చెప్పారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పిల్లలే సంపద కార్యక్రమానికి ఇవాళ్టి నుంచే నాంది - మిగతా3లో



## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

- ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

## వియత్నాంలో ఘోర ప్రమాదం..



- ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక...
- 15 మంది మృతి
- వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న స్పీడ్‌బోట్ బోల్తా
- ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం
- ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ.. సహాయక చర్యలు ముమ్మరం



## ధవళేశ్వరం మరింత
# పటిష్ఠం


- కొత్తగేట్లు అమర్చే పనుల్ని ఈనెల 13న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్ల ఏర్పాటుకు శ్రీకారం
- రూ.153 కోట్లతో 117 పాత గేట్ల స్థానంలో కొత్తవి
- ఈనెల 13న పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- పిచ్చుకలంకలో రైతులతో భేటీ, పోలవరం ప్రాజెక్టు పరిశీలన
- సీడబ్ల్యూసీ సిఫార్సుల మేరకు బ్యారేజీ ఆధునికీకరణ

**అమరావతి**

ఉభయ గోదావరి జిల్లాలకు జీవనాడిగా, లక్షలాది ఎకరాలకు సాగు, తాగునీరు అందిస్తున్న సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ ఆధునికీకరణకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కాలం చెల్లిన పాత గేట్ల స్థానంలో కొత్తవి అమర్చే పనులను ఈ నెల 13న ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా బ్యారేజీని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ముందడుగు వేసింది. బ్యారేజీ గేట్లను నిర్మించి 50 ఏళ్లు దాటడంతో వాటి సర్వీస్ లైఫ్ ముగిసిందని, - మిగతా3లో

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం
# ఎంతో కుదేలైంది

- ఉద్యోగ సంఘాలతో మంత్రుల బృందం చర్చ
- శ్రీకాకుళంలో తలపెట్టిన ఉద్యమ సన్నాహక సభ తాత్కాలిక వాయిదా
- అమరావతి జేఏసీ ఉద్యోగ సంఘాలతో మంత్రుల బృందం చర్చలు
- 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసిన ఉద్యోగ నేతలు
- సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కూటమి ప్రభుత్వం




**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. తమకు రావాల్సిన బకాయిలు, డీఏలు, పీఆర్సీ సహా పలు డిమాండ్లపై గళం విప్పుతున్న ఉద్యోగులతో ప్రభుత్వం చర్చల ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సచివాలయంలో ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘం నేతలతో మంత్రుల బృందం విస్తృతంగా చర్చలు జరిపింది. మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి ఈ చర్చల్లో పాల్గొని ఉద్యోగుల సమస్యలను సావధానంగా విన్నారు. ఈ దఫా చర్చలు సఫలం కావడంతో ఉద్యోగులు ఆందోళన బాట వీడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని - మిగతా3లో



## రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి

- రామమందిర నిర్మాణ పనులపై కీలక వ్యాఖ్యల చేసిన కమిటీ ఛైర్మన్
- జులై 30 నాటికి ప్రధాన ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని వెల్లడించిన నృపేంద్ర



## న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకుకోర్టు నోటీసులు

కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌పై కథనాలే కారణం

## ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్న ఏబీవీపీ
- వీటిపై ఆధారపడి 20 లక్షల మంది విద్యార్థులు చదుకుంటున్నారని వెల్లడి
- ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలు కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపాటు



## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

# శతాబ్దపు క్రీడా సంబంధాలు

భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్, ఆస్ట్రేలియాలో 2032 ఒలింపిక్స్ నేపథ్యంలో సహకారం

భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో కలిసి ఆక్లాండ్‌లో జరిగిన 'స్పోర్టింగ్ షోకేస్' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా మోదీ తన క్రీడా దౌత్యానికి మరింత పదునుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఎల్లప్పుడూ బలమైన వారధిగా నిలిచాయి. ఈ ఏడాదితో మన మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి ఒక శతాబ్దం పూర్తవుతోంది. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో కలిసి నేను పాల్గొన్న స్పోర్టింగ్ షోకేస్‌లో అత్యాధునిక క్రీడా ఆవిష్కరణలను చూశాను. టెక్నాలజీ, సృజనాత్మకత క్రీడల భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుతున్నాయో, మన రెండు దేశాలను మరింత దగ్గరికి ఎలా చేరుస్తున్నాయో చూడటం అద్భుతంగా ఉంది" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే తన విస్తృత ప్రయత్నాల్లో భాగంగానే ప్రధాని మోదీ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో క్రీడా సంబంధాలపై దృష్టి సారించారు. మెల్‌బోర్న్‌లోని చారిత్రక క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల వేడుకలో మోదీ పాల్గొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జెసింటా అలన్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ క్రికెట్, కబడ్డీ,




ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ ఆడుతున్న యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా క్రీడా దిగ్గజాలైన స్టీవ్ వా, లీసా స్థలేకర్ వంటి వారు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కలిసి 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను ప్రారంభించారు. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో క్రీడలు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు కీలక స్తంభాలని ఈ రోడ్‌మ్యాప్ నొక్కి చెబుతోంది. భవిష్యత్ దశాబ్దంలో క్రీడా రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని మోదీ అన్నారు. భారత్ 2030లో కామన్వెల్త్ క్రీడలకు, ఆస్ట్రేలియా 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్రీడలు, సంబంధిత పరిశ్రమలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ఇది ఒక సహజమైన అవకాశమని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు మోదీ అభినందనలు తెలిపారు. క్రీడా నైపుణ్యం, యువత భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి

అయోధ్యలోని రామ మందిర ప్రధాన నిర్మాణ పనులు జులై 30 నాటికి పూర్తి కానున్నాయి. ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకుందని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్, ప్రధాని మోదీ మాజీ ముఖ్యకార్యదర్శి నృపేంద్ర మిశ్రా వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు. ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న స్మారక నిర్మాణాల్లో ఎక్కువ భాగం పూర్తయ్యాయని నృపేంద్ర మిశ్రా చెప్పారు. నిరంతరం వెలిగే అఖండ జ్యోతి ఏర్పాటుకు సంబంధించిన పని మాత్రమే మిగిలి ఉందని, మిగతా నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. మరో స్మారక నిర్మాణం కూడా జులై చివరి నాటికి పూర్తవుతుందని, దీంతో ఆలయ ప్రధాన నిర్మాణ కార్యక్రమాలు పూర్తిగా ముగుస్తాయని పేర్కొన్నారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆలయ సముదాయానికి వెలుపల చేపడుతున్న కొన్ని మౌలిక వసతుల పనులు మరికొంత కాలం కొనసాగనున్నాయని మిశ్రా తెలిపారు. సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణాన్ని సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అలాగే ఆలయ సముదాయానికి బయట నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు నవంబర్ లేదా డిసెంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.

**20 గ్యాలరీలతో రామ్ కథా సంగ్రహాలయం**

భక్తులకు శ్రీరాముడి చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో పరిచయం చేసేలా రూపొందిస్తున్న 'రామ్ కథా సంగ్రహాలయ్' పనులపై కూడా మిశ్రా వివరాలు వెల్లడించారు. ఈ మ్యూజియంలో ఏర్పాటు



చేయనున్న 20 గ్యాలరీలకు సంబంధించిన కథా రూపకల్పన పూర్తయిందని చెప్పారు. గ్యాలరీల్లో వినియోగించనున్న సాంకేతికత, వీడియో ప్రదర్శనలపై తుది నిర్ణయాలు తీసుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**'నిర్వహణ బాధ్యతలు నా పరిధిలో లేవు'**

ఆలయానికి రోజూ భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తుల నిర్వహణ, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై అడిగిన ప్రశ్నకు నృపేంద్ర మిశ్రా ఈ విధంగా స్పందించారు. ఆలయ నిర్వహణ వ్యవస్థను తాను పరిశీలించలేదని, ఆ బాధ్యత తన పరిధిలోకి రాదని స్పష్టం చేశారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన అనుబంధ ప్రాజెక్టులు కూడా దశలవారీగా పూర్తికానుండటంతో, అయోధ్య రామమందిర సముదాయం మరింత సమగ్ర రూపాన్ని సంతరించుకోనుంది. ఇప్పటికే దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు అయోధ్యకు చేరుకుంటుండగా, పూర్తి స్థాయి అభివృద్ధి అనంతరం భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

**విరాళాల చోరీపై స్పందన**

రామమందిర విరాళాల చోరీ కేసుపై కూడా మిశ్రా స్పందించారు. దీనిని నేను పూర్తిగా కానుకల చోరీకి సంబంధించిన ఘటనగానే భావిస్తున్నా. ఇది మాకు ఒక మచ్చ అని మా కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి పేర్కొన్నారు. ఒక రకంగా చెప్పాలంటే, ఇది తీవ్రమైన అవమానకరమైన విషయం. రామమందిరంలో ఇలాంటి ఘటన జరగడం మనందరికీ సిగ్గుచేటు. ఇది పరిపాలనాపరమైన ఏర్పాట్లకు సంబంధించిన సమస్య. వ్యవస్థను మెరుగుపరుస్తామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని నృపేంద్ర మిశ్రా పేర్కొన్నారు. ఇక అయోధ్య విరాళాల చోరీపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 13న విచారణ చేపట్టనుంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందుకు ఈ వ్యాజ్యం వెళ్లనుంది. మొత్తం రూ.2-3 కోట్లు చోరీ చేసినట్లు సిట్ గుర్తించింది. రామాలయ విరాళాల కౌంటింగ్ కేంద్రాల నుంచి రూ.500 నోట్లతో మొదలుపెట్టి రెండు మూడు నెలల్లోనే ఈ భారీ మొత్తాన్ని దొంగతనం చేసినట్లు తెలిపారు.

# న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకుకోర్టు నోటీసులు

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ కొత్త విమానం గురించి వార్త రాసినందుకు అమెరికా వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్‌లకు కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. ఖతర్ బహుమతిగా ఇచ్చిన విమానాన్ని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడి అధికారిక విమానంగా మార్చిన సంగతి, వారం రోజుల క్రితమే ఇది అందుబాటులోకి వచ్చిన విషయమూ తెలిసిందే. అయితే ఈ కొత్త విమానంలో భద్రతా వ్యవస్థలను ప్రశ్నిస్తూ న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లు వార్తలు ప్రచురించారు. దీనిపై శుక్రవారం తమ రిపోర్టర్లు జూలియన్ ఈ. బార్న్స్, ఎరిక్ లిప్టన్, టైలర్ పేజర్, ఎరిక్ ష్మిట్లకు నోటీసులు జారీ అయినట్లు న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. రానున్న బుధవారం మాన్‌హాటన్‌లోని ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ముందు సాక్ష్యం ఇవ్వాలన్నది ఈ నోటీసుల సారాంశం. ఫెడరల్ ఏజెంట్లు కొంతమంది జర్నలిస్టుల ఇళ్లకు వెళ్లి మరీ నోటీసులు జారీ చేయడం గమనార్హం.

**ఇదీ నేపథ్యం...**

డొనాల్డ్ ట్రంప్ గత వారం కొత్త ఎయిర్ ఎయిర్ ఫోర్స్‌వన్‌లో టర్కీలో జరిగిన నాటో సదస్సుకు వెళ్లారు. అయితే బుధవారం మాత్రం పాత ఎయిర్ ఫోర్స్--వన్‌లో ఇంగ్లాండ్‌లోని మిల్డెన్ హాల్లో ఉన్న రాయల్ ఎయిర్‌ఫోర్స్ కేంద్రానికి వెళ్లారు. ఆసక్తిక రంగా కొత్త విమానమూ అక్కడకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ట్రంప్ కొత్త విమానంలో తిరిగి వచ్చారు. అమెరికా -- ఇరాన్‌ల మధ్య కాల్పుల ఒప్పందం విఫలమైన సందర్భంలోనే విమానాల మార్పు జరిగింది. అమెరికా ఇరాన్‌పై



దాడులు చేయగా ఇరాన్ మూడు గల్ఫ్ అరబ్ దేశాలపై క్షిపణులు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో 40 కోట్ల డాలర్ల ఖర్చుతో మార్పులుచేర్పులు చేసిన కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ఆధునిక భద్రత వ్యవస్థలు లేవేమో అన్న అనుమానం తో న్యూయార్క్ టైమ్స్ ఒక కథనాన్ని ప్రచురించింది. భద్రతా దళాల సూచనల మేరకు అధ్యక్షుడు పాత విమానంలో వెళ్లారని తెలిపింది. అయితే ట్రంప్ వాటిని ఖండించారు. సైనికులకు కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌ను చూపేందుకే మిల్డెన్‌హాల్‌లో ఆగినట్లు సోషల్ మీడియాలో తెలిపారు. వైట్ హౌస్ కొత్త విమానంలో భద్రతా లోపాలు లేవని స్పష్టం చేసింది. న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకు నోటీసులు జారీ చేసిన విషయంపై శనివారం వరకూ వైట్‌హౌస్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. నేడు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు. నూతన టెక్నాలజీ, సంప్రదాయ వేదికలు ఒకదానికొకటి పోటీ కాదని, అవి పరస్పర పూరకాలు అని రక్షణ మంత్రి తెలిపారు. "ఒక సంప్రదాయ వేదిక కొత్త టెక్నాలజీ లేకుండా బలహీనపడుతుంది, అదే సమయంలో టెక్నాలజీకి ఒక వేదిక అవసరం. అందుకే, రెండు రంగాల్లోనూ రాణిస్తూ, వాటి మధ్య సమతుల్యం పాటించాలనేది భారత విధానం. భవిష్యత్ సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతూనే, మన సంప్రదాయ సామర్థ్యాలను నిరంతరం పదునుపెట్టుకుంటాం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఈ సంకల్పానికి, నిబద్ధతకు ప్రతీక" అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు.. సంప్రదాయ, ఆధునిక సామర్థ్యాలను సమర్థవంతంగా మేళవించగల భారత శక్తిని నిరూపించాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆత్మరక్షణకే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుపై నిర్ణయాత్మకమైన దెబ్బకొట్టి, వారిని పూర్తిగా నిర్మూలించగల సత్తా భారత్‌కు ఉందని ఈ ఆపరేషన్ రుజువు చేసిందని పేర్కొన్నారు. యుద్ధనౌకల నిర్మాణం కేవలం నౌకాదళాన్ని బలోపేతం చేయడమే కాదని, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. భారత్‌ను నౌకా నిర్మాణ రంగంలో గ్లోబల్ హబ్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'పై వేగంగా పనిచేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## వియత్నాంలో ఘోర ప్రమాదం..



వియత్నాంలో భారత పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడి మునిగిపోయింది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో కనీసం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగానే ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓషన్ పెరల్ ఐలాండ్ కంపెనీకి చెందిన 'ఏజీ-26751' అనే పర్యాటక స్పీడ్ బోటులో భారత పర్యాటకులు సిబ్బందితో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఫు క్వాక్ దీవి సమీపంలోని హోన్ మే రుట్ న్గోయి ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో, బలమైన గాలులు మరియు అలల ఉధృతికి పడవ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 21 మందిని రక్షించగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఒక మొబైల్ కంపెనీ తరపున సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 40 మంది ఉన్నారు. మృతుల్లో మచిలీపట్నంకు చెందిన డిస్ట్రిబ్యూటర్ గిల్లి కిశోర్ భార్య జయశ్రీ, కడపకు చెందిన ముడియం శ్రీధర్ ఉన్నట్లు గుర్తించారు. గిల్లి కిశోర్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. కడపకు చెందిన నయీమ్ అనే డిస్ట్రిబ్యూటర్ ఆ బోటు ఎక్కకపోవడంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మొత్తం ఐదు బోట్లలో పర్యాటకులు విహారానికి వెళ్లగా, అందులో ఒక బోటు ప్రమాదానికి గురైంది. ఈ విషాద ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం తక్షణమే స్పందించింది. ప్రమాదాన్ని ధ్రువీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన కార్యాలయం, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొంది. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీ, హనోయ్‌లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను (084 36 281 7930, 084 91 552 37 14, 084 33 452 0414, 084 91 308 9165) కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## 17 ఏళ్లకే అరుదైన గౌరవం.. 300 మంది అమెరికా నేవీ క్యాడెట్స్‌కు లీడర్‌గా భారత సంతతి విద్యార్థిని

**యూఎస్ నేవీ కెడెట్ ప్రోగ్రాంలో భారత సంతతి యువతికి అరుదైన గౌరవం**

**17 ఏళ్ల రిధి చౌహాన్.. 300 మంది విద్యార్థుల బెటాలియన్‌కు కమాండింగ్ ఆఫీసర్**

**న్యూయార్క్‌లోని హైస్కూల్‌లో అత్యున్నత క్యాడెట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని**

**రాజస్థాన్ మూలాలున్న రిధి.. భవిష్యత్తులో నేవల్ ఆఫీసర్ కావడమే లక్ష్యమని వెల్లడి**

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ యువతి చిన్న వయసులోనే అరుదైన ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. 17 ఏళ్ల రిధి చౌహాన్, న్యూయార్క్‌లోని ఓ హైస్కూల్‌లో నేవీ జూనియర్ రిజర్వ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్ (ఎన్‌జీఆర్ఓటీసీ) ప్రోగ్రాంలో అత్యున్నత క్యాడెట్ ర్యాంకును కైవసం చేసుకుంది. సుమారు 300 మంది విద్యార్థులున్న బెటాలియన్‌కు 'బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్'గా బాధ్యతలు చేపట్టింది. క్వీన్స్‌లోని బెంజమిన్ ఎన్. కార్డోజో హైస్కూల్‌లో ఈ గౌరవం దక్కించుకుంది. ఈ ఉన్నత పదవిలో భాగంగా రిధి వారానికి నాలుగు రోజులు తన బెటాలియన్‌లోని క్యాడెట్ల డ్రిల్ ప్రాక్టీస్, శిక్షణ, కార్యకలాపాలు, సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం తరచుగా ఉదయం 7 గంటల కన్నా ముందే పాఠశాలకు చేరుకుంటుంది. యూఎస్ నేవీ సహకారంతో నడిచే ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం. ఈ పదవిని చేపట్టడం ద్వారా ఈ ప్రోగ్రాంలో విద్యార్థి నాయకత్వానికి అత్యున్నత శిఖరానికి చేరినట్టయింది. ఈ స్థాయికి రావడానికి ముందు రిధి అకడమిక్ కమాండర్, స్టెమ్ (ఎస్‌టీఈఎం) కమాండర్, ప్లాటూన్ లీడర్ వంటి పలు కీలక హోదాల్లో సమర్థవంతంగా పనిచేసింది. ఆమె అకడమిక్ కమాండర్‌గా ఉన్నప్పుడు, పాఠశాల బృందం వరుసగా రెండేళ్లు జాతీయ స్థాయి లీడర్‌షిప్ అండ్ అకడమిక్ బౌల్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. స్టెమ్ కమాండర్‌గా, యూనిట్ కోసం మొట్టమొదటి 'సీపెర్చ్' అనే అండర్‌వాటర్ రోబోట్‌ను నిర్మించడంలో క్యాడెట్లకు నాయకత్వం వహించింది. తన పదవీకాలంలో 200 మందికి పైగా తోటి క్యాడెట్లకు మార్గనిర్దేశం చేసింది.

# జనాభా నియంత్రణ కాదు సంరక్షణే ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

పలుకుతున్నామని ప్రకటించారు. దేశమంటే మట్టికాదోయ్–దేశమంటే మనుషులోయ్ అని గురజాడ చెప్పిన మాటల్ని మరోమారు గుర్తు చేశారు. జనాభా నియంత్రణ కాదు, జనాభా సంరక్షణ కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. గతంలో జనాభా నియంత్రణపై ఆలోచన చేశామని, దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టాయని చెప్పారు.

**ఇప్పుడు విధానం మారింది**

మహిళల్లో అక్షరాస్యత పెరిగితేనే జనాభా నియంత్రణ సాధ్యమని అప్పట్లో ఆలోచన చేశామని స్థానిక సంస్థల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత అనే నిబంధనలు కూడా పెట్టారని గుర్తు చేశారు. ఒక్కరు ముద్దు, ఇద్దరితో సరి, ముగ్గురు వద్దు లాంటి ప్రచారాలు చేశామని ఇప్పుడు విధానం మారిందని సీఎం చెప్పారు. 20 ఏళ్ల క్రితం ఐటీ లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సంపద సృష్టించామని, ఇప్పుడు ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు ఉంటారని చెప్పారు. అప్పుడు ఐటీ, ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నానని, తాజాగా జనాభా నిర్వహణ గురించి కూడా చర్చిస్తున్నామని చెప్పారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ మన రాష్ట్రంలో పడిపోయిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో జనాభా గణనీయంగా తగ్గిపోతోందని, భారత్?లో దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి కూడా అదేనని చెప్పారు. ఎలాంటి అభివృద్ధి అయినా జనాభా ఉంటేనే అది సార్థకం అవుతుందని చెప్పారు. మైక్రో ఫ్యామిలీల గురించి యువత ఆలోచన చేయటం ప్రమాదకరమన్నారు. మన అభివృద్ధి సమతుల్యం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నొక్కిచెప్పారు.

**చిన్నారుల సంఖ్య తగ్గుతోంది**

ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా తగ్గిపోవడం వల్ల ఏర్పడుతున్న ప్రభావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారుల సంఖ్య తగ్గుతోందని, అదే సమయంలో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ వంద మంది జనాభాలో 89శాతం మందికి మొదటి, రెండో సంతానం




లేదని, ఏపీలోని విశాఖపట్నం లాంటి జిల్లాల్లో ఫెర్టిలిటీ రేటు అతి తక్కువగా ఉందన్నారు. ఏపీ విస్తీర్ణంలో 7వ స్థానంలో ఉన్నా పాపులేషన్ డెన్సిటీలో తక్కువ స్థాయిలో ఉన్నామని చెప్పారు. పిల్లలే సంపద అనే విధానాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకుంటోందన్నారు.

జనాభా సంరక్షణ అనేదే ఈ సమయంలో కీలకమని జనాభా పెంచాలని మాట్లాడితే విమర్శలు వచ్చాయని చెప్పారు. పిల్లలను పెంచటం అనేది కేవలం మహిళల బాధ్యత మాత్రమే కాదని, స్త్రీ–పురుషుల ఉమ్మడి బాధ్యతని చెప్పారు. కాన్పుల్లో సిజేరియన్లు తగ్గించాల్సిన అవసరం ఉందని, మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యంత కీలకమన్నారు. ఇవాళ తెలంగాణాలో పోక్సో నిందితుడు కేసు పెట్టినవారి కుటుంబాన్ని, తన సొంత కుటుంబాన్ని హత్య చేశాడని ఇది అత్యంత దారుణమైన ఘటనగా అభివర్ణించారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతారహితంగా వినియోగించటం, అసభ్యకరమైన, హింసాత్మక దృశ్యాలను నియంత్రించాలని చెప్పారు.

**జనాభాను ప్రోత్సహించాలి**

సోషల్ మీడియా వ్యసనంగా మారితే ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తుతాయని చెప్పారు. సాంకేతికత, ఆధ్యాత్మికత ద్వారా యువతకు ప్రపంచాన్ని జయించే శక్తి సొంతం అవుతుందని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సంజీవని కార్యక్రమం చేపట్టామని, మహిళలకు పనిచేసే చోట్ల చైల్డ్ కేర్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. యువతతోపాటు పెద్దవాళ్లు కూడా నిరంతరం సమాజహితం కోసం ఆలోచన చేస్తూ ఆస్తిగా తయారు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో తల్లికి వందనం కింద ప్రతీ ఒక్కరికీ రూ.15వేల చొప్పున ఇస్తున్నామని, జనాభాను ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని టెప్పారు.

2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలకు చేర్చాలన్నదే సంకల్పమని చెప్పారు. జనాభా లేకపోతే మనం చేసుకున్న అభివృద్ధి లక్ష్యాలను సాధించలేమని చెప్పారు. 15 శాతం వృద్ధిరేటుతో లక్ష్యాల మేరకు ముందుకు వెళ్తే 2040 నాటికే స్వర్ణాంధ్ర సాధించగలుగుతామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో సంప్రదించి పిల్లలే సంపద కార్యక్రమాన్ని చేపడతామని, పాపులేషన్ మేనేజ్మెంట్ అనేది ఒక రియాలిటీ అని గుర్తించాలని చెప్పారు. కుటుంబ వ్యవస్థ భారత్?కే సొంతమైన ఓ అద్భుతమైన వరమని, ఈ వారసత్వాన్ని మనం అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కుటుంబ వ్యవస్థను కాపాడుకుని ప్రపంచానికే ఆదర్శంగా మనం అంతా నిలవాలని కోరారు. జనం ఉంటేనే అభివృద్ధి అని, జనాభా ఉంటేనే నిజమైన భవిష్యత్తని సీఎం అభిప్రాయపడ్డారు. పిల్లలే సంపద –పెద్ద కుటుంబమే శ్రీరామరక్షని, దీనిని ప్రజలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

“జనాభా నియంత్రణ కాదు, జనాభా సంరక్షణ కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపడుతుంది. ఒక్కరు ముద్దు, ఇద్దరితో సరి, ముగ్గురు వద్దు లాంటి ప్రచారాలు చేశాం. ఇప్పుడు విధానం మారింది. 20 ఏళ్ల క్రితం ఐటీ లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సంపద సృష్టించాం. టోటల్ ఫెర్టిలిటీ రేట్ మన రాష్ట్రంలో పడిపోయింది.”

సమావేశానికి ముందు సీఎం చంద్రబాబు నాయుడు స్టాళ్లను పరిశీలించారు. సమావేశం అనంతరం జనాభాపై ప్రభుత్వ విధానానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా హాజరయ్యారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఎంతో కుదేలైంది

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు స్పష్టం చేశారు. ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘం నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులతో మంత్రులు భేటీ అయ్యారు. సంఘం నేతలు మొత్తం 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రులకు అందజేశారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ కమిషన్ ఏర్పాటుపై ఇరువర్గాలు చర్చించాయి. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై ప్రాథమికంగా మాట్లాడుకున్నారు. 2014–19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉద్యోగులకు జరిగిన మేలును నేతలు గుర్తు చేసుకున్నారు.

**ఆర్థిక విధ్వంసం వల్లే జాప్యం**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఎంతో కుదేలైందని మంత్రులు ఉద్యోగులకు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగానే ఉద్యోగులకు ఇప్పుడు వెంటనే న్యాయం చేయలేకపోతున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు, ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను నేతలకు వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు సైతం అర్థం చేసుకోవాలని మంత్రులు కోరారు.

**21న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీ**

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమైన సమావేశాల వల్ల ఈ భేటీకి హాజరు కాలేకపోయారు. ఆయన అందుబాటులో ఉండేలా ఈనెల 21న గానీ లేదా అంతకంటే ముందే మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. 21వ తేదీన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించనున్నారు. అన్ని ఉద్యోగ సంఘాల అభిప్రాయాలు తీసుకుని, ఒక సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు హామీ ఇచ్చారు. పీఆర్సీ, ఏరియర్స్, డీఏల చెల్లింపులపై రాష్ట్ర పరిస్థితిని బట్టి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. “అమరావతి జేఏసీ ఉద్యోగ సంఘాలతో మేం సానుకూలంగా చర్చలు జరిపాం. వారు మొత్తం 23 డిమాండ్లను మా ముందు ఉంచారు. ప్రతి డిమాండ్ మీద ప్రాథమికంగా చర్చించాం. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్లే రాష్ట్ర పరిస్థితి కుదేలైందని వివరించాం. ఆర్థిక మంత్రి అందుబాటులో లేకపోవడంతో, 21వ తేదీలోగా మరోసారి భేటీ అవుతాం.

**ఉద్యమ కార్యాచరణ వాయిదా**

మంత్రులతో చర్చలు సఫలం కావడంతో ఏపీ జేఏసీ అమరావతి నేతలు మెత్తబడ్డారు. ప్రభుత్వంతో సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగిన నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణను వాయిదా వేసుకుంటున్నట్లు నేతలు ప్రకటించారు. రేపు శ్రీకాకుళంలో తలపెట్టిన ఉద్యమ సన్నాహక సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కాగా, భవనాలపై పన్నుల విధింపు, ఆర్టీసీ ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం వంటి అంశాలపై కూడా ఉద్యోగ నేతలు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. వాటిని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు భరోసా ఇచ్చారు. “రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళు న్నప్పుడు ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య ఎలాంటి గ్యాప్ ఉండకూడదన్నదే మా లక్ష్యం. ఉద్యోగ సంఘాలు అడిగే డిమాండ్లలో న్యాయం ఉంది. ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం దిశగా వెళ్తున్నాం. మా చర్చలతో వారు ఉద్యమ బాటను తాత్కాలికంగా ఆపుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర పరిస్థితికి అనుగుణంగా ఏది ఎప్పుడు చేయగలమో స్పష్టమైన కార్యాచరణను ప్రకటిస్తాం.”

## ముంబయిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతం

-మొదటిపేజీ తరువాయి

శస్త్రచికిత్స తప్పనిసరి అని వైద్యులు సూచించారు. అయితే రెండు భుజాలకు ఒకేసారి ఆపరేషన్ చేస్తే నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందుకే ప్రస్తుతానికి కుడి భుజానికి మాత్రమే సర్జరీ చేశారు. సుమారు మూడున్నర గంటల పాటు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. మరో రెండు నెలల వ్యవధిలో ఎడమ భుజానికి రెండో సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

**గాయాలు ఎలా అయ్యాయంటే**

పవన్ కల్యాణ్‌కు ఈ గాయాలు ఒకేసారి అయినవి కావు. గతంలో పవన్ నటించిన బ్లాక్ బస్టర్ ‘గబ్బర్ సింగ్’ సినిమా షూటింగ్ సమయంలో ఆయనకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి. ఆ తర్వాత రాజకీయాల్లో బిజీ అయ్యారు. 2019లో జరిగిన రాయలసీమ జిల్లాల పర్యటనలోనూ ఆయన గాయపడ్డారు. అలాగే ఇటీవలి ఎన్నికల ముందు చేపట్టిన వారాహి యాత్ర సమయంలోనూ అభిమానుల తాకిడికి ఆయనకు గాయాలు అయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో పవన్ ముక్కుకి ఓ చిన్న శస్త్రచికిత్స జరిగింది. ఆ ఆపరేషన్ చేసే సందర్భంలో వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు. అప్పుడే ఆయన భుజాలకు రొటేటర్ కఫ్ గాయాలు ఉన్నట్లు గుర్తించారు.

**‘పూర్తి శక్తిని పుంజుకోవాలి’**

పవన్ కల్యాణ్ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల పలువురు ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. పవన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. “పవన్ అన్నకు ఆపరేషన్ సాఫీగా జరగాలని కోరుకుంటున్నా. పవన్ అన్న త్వరగా కోలుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటూ, ఆయన తన పూర్తి శక్తిని పుంజుకోవాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా” అని లోకేశ్ పేర్కొన్నారు. పవన్‌కు శస్త్రచికిత్స విజయవంతం అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ పోస్ట్ పెట్టారు. ఆయన త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# రెడ్ ఫ్లాగ్‌తో వైసీపీ...

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక విషయంలో చాలా గర్వపడుతూ వస్తోంది. తాము ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చామని గొప్పగా చెప్పుకుంటూ ఉంటుంది. కానీ మొన్నటి ఎన్నికల్లో ఓటమితో ఆ పార్టీకి అసలు సినిమా అర్థమయింది. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్తే ఇబ్బందికరమని ఆ పార్టీ భావిస్తోంది. అలాగని ఆ పార్టీతో కలిసివచ్చే పార్టీలు లేవు. దానికి కారణం జగన్మోహన్ రెడ్డి స్వయంకృతాపం. అధికారంలో ఉన్నప్పుడు ఒక్క పార్టీతో కూడా చెలిమి లేదు. అసలు ఇతర రాజకీయ పార్టీలను లెక్క చేసేవారు కాదు. ఇప్పుడు అదే ఆ పార్టీకి మైనస్. ఆ పార్టీతో జత కలిసేందుకు ఏ పార్టీ ముందుకు రాని పరిస్థితి. అయితే ఇప్పుడు వామపక్షాల్లో ఒకటైన సిపిఐ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కలుస్తోంది. కానీ అది ప్రభుత్వంపై పోరాటం చేసే క్రమంలో. ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శించే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తోంది సిపిఐ. తాజాగా జోసెఫ్ రావణ్ అరెస్ట్ విషయంలో స్పందించారు సిపిఐ నారాయణ. ప్రభుత్వ చర్యలను తప్పుపడుతున్నారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో సిపిఐ జతకలుస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.దేశవ్యాప్తంగా వామపక్షాలు ఉనికిని కోల్పోయాయి. చివరకు కేరళలో సైతం ఆ పార్టీ చేతులెత్తేసింది. కానీ ఇప్పటికీ ప్రజా సంఘాల రూపాల్లో వామపక్షాలు బలంగా ఉన్నాయి. అయితే వామపక్షాల అవసరం అధికార పార్టీలకంటే ప్రతిపక్షాలకి ఎక్కువగా ఉంటుంది. క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు చేయాలంటే వామపక్షాల అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇంకా రెండున్నర సంవత్సరాలు మాత్రమే ఉండడంతో కచ్చితంగా ప్రజా పోరాటాలు చేయాల్సి ఉంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే వామపక్షాలను కలుపు కెళ్తే మంచి ప్రయోజనం ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో



పొత్తు పెట్టుకుని తక్కువ సీట్లు విడిచిపెట్టిన అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లాభం అని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.వచ్చే ఎన్నికల్లో ఆ మూడు పార్టీలు కూటమిగా ముందుకు వెళ్లడం ఖాయం. మరో 15 ఏళ్ల పాటు కలిసి ఉంటామని పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరి పోరాటం చేస్తే మాత్రం ఆ పార్టీకి ఇబ్బందికరమే. మొన్నటి ఎన్నికల వరకు ఒక ఎత్తు.. అంతకు ముందు పరిస్థితి వేరు.. మునుపటి మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరించలేదు. ఆపై చాలా వర్గాలు దూరమయ్యాయి. తనకున్న సంప్రదాయ ఓటు బ్యాంకుకు తోడు వామపక్షాల బలం లభిస్తే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఉంటుంది. లేకుంటే కష్టం అన్న టాక్ ఉంది. ముఖ్యంగా సిపిఐ లాంటి పార్టీతో దూకుడుగా ముందుకు సాగితే కొన్ని జిల్లాల్లో ప్రభావం చూపవచ్చు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి సంబంధించి మంత్రి నారా లోకేష్ ను నిలదీసింది సిపిఐ నేతలు. జగన్మోహన్ రెడ్డి పర్యటనలో సైతం సీపీఐ నేతలు కనిపించారు. అందుకే సిపిఐ తో వైసీపీ పొత్తు ఉంటుందన్న అనుమానం వ్యక్తం అవుతోంది. మరి జగన్ మనసులో ఏముందో తెలియాలి.

## ధవళేశ్వరం మరింత పటిష్ఠం...



-మొదటిపేజీ తరువాయి

వాటిని మార్చాలని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) గతంలోనే సిఫార్సు చేసింది. ఈ సూచనల మేరకు, ప్రస్తుత ప్రభుత్వం బ్యారేజీ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఆధునికీకరణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. మొత్తం రూ.152.95 కోట్ల వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా, శిథిలావస్థకు చేరిన 117 ఫ్లడ్ గేట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను బిగించనున్నారు. దీంతోపాటు, 12 హెడ్ స్లూయిజ్ గేట్లకు మరమ్మతులు, 175 క్రెస్ట్ గేట్లకు కొత్త రబ్బరు సీల్స్, 734 రోలర్ బేరింగ్స్ అమర్చనున్నారు. బీఈసీఓఎమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పనులను దక్కించుకోగా, రెండేళ్లలో పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించనుంది. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం చూపిందన్న విమర్శలు ఉన్నాయి. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని, ధవళేశ్వరం బ్యారేజీ విషయంలోనూ కనీస మరమ్మతులు చేపట్టలేదని ఆరోపణలు వచ్చాయి. అయితే, 2014లో టీడీపీ ప్రభుత్వం రూ.31.77 కోట్లతో 58 గేట్లకు మరమ్మతులు చేయించింది. ఇప్పుడు పూర్తిస్థాయి ఆధునికీకరణకు నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ఈ నెల 13న ఉదయం 10:25 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 11:25 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నూతన గేట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 11:45 గంటలకు ఆత్రేయాపురం మండలం పిచ్చుకలంక గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:20 గంటలకు పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. అక్కడ ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 2 పనులు, పవర్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 5:20 గంటలకు పోలవరం పర్యటన ముగించుకుని తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# చిత్తూరు జిల్లాల్లో బంగారు గనులు


**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో బంగారు గనుల అన్వేషణలో ఉంది. కర్నూలు జిల్లా జొన్నగిరి, చిత్తూరు జిల్లా కుప్పంలో బంగారు గనుల్ని గుర్తించగా.. శ్రీసత్యసాయి జిల్లా జౌకల, రామగిరి ప్రాంతంలో గనులు ఉన్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పరిశోధనలు చేసి త్వరలోనే స్పష్టతకు రానున్నారు. జౌకల ప్రాంతంలో మొత్తం ఆరు బ్లాకులు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం నాలుగు దశల్లో బంగారం నిక్షేపాలపై రీసెర్చ్ చేసి నివేదికను సమర్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బంగారం నిక్షేపాలు ఒక్కొక్కటిగా బయటుకొస్తున్నాయి. ఇటీవల కర్నూలుజిల్లా జొన్నగిరిలో బంగారం గనులు ప్రారంభంకాగా.. చిత్తూరు జిల్లా కుప్పంలోనూ బంగారు గనులున్నాయని గుర్తించారు. తాజాగా సత్యసాయి జిల్లాలో బంగారం నిక్షేపాలు ఉన్నాయని తేలింది. రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి జిల్లాలోని ఎన్పీకుంట మండలం జౌకల ప్రాంతంలో ఖనిజాన్వేషణ ప్రక్రియను వేగవంతం చేసింది. గతంలోనే ఇక్కడ భారీగా బంగారం నిక్షేపాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది. ఈ ప్రాంతంలో బంగారం ఎంతమేరకు ఉందో స్పష్టత కోసం రీసెర్చ్ చేసేందుకు సిద్ధమయ్యారు. బంగారాన్ని అన్వేషించేందుకు ఆరు ప్రైవేట్ ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించారు. జౌకల ప్రాంతంలో మొత్తం ఆరు బ్లాకులు ఉండగా.. నాలుగు దశల్లో పరిశోధన చేయనున్నారు. ఈ పరిశోధనలు పూర్తయ్యాక నివేదికల్ని



పరిశీలించి బంగారం నిక్షేపాలపై ఒక అవగాహనకు వచ్చాక మైనింగ్‌కు అనుమతిస్తారు.వాస్తవానికి 2015లోనే శ్రీ సత్యసాయి జిల్లా జౌకల ప్రాంతంలో ఉన్న ఆరు బ్లాకుల్లో బంగారం నిక్షేపాలపై మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ట్రస్ట్ పరిశోధనలు చేసింది. కర్ణాటకలోని కోలార్ గ్రీన్‌స్టోన్ బెల్ట్‌తో ఈ ప్రాంతం పోలి ఉందని.. నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. 2022లో ఈ పరిశోధనలు జీ4 దశలో ఆగిపోవడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా ఏపీ ప్రభుత్వం ఆగిపోయిన జీ4 దశ నుంచి మళ్లీ బంగారం నిక్షేపాలపై పరిశోధనల్ని ప్రారంభించనుంది. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో పరిశోధనల తర్వాత స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఒకవేళ నిక్షేపాలు ఉంటే తవ్వకాలకు అనుమతి ఇస్తారు.ప్రస్తుతం బంగారం నిక్షేపాలు ఉన్నాయని చెబుతున్న జౌకల వెలిగల్లు గ్రీన్‌స్టోన్ బెల్ట్ కొత్తపల్లి బ్లాక్ ప్రాంతంలో ఉంది. ఈ ఏరియాలో ఆరు బ్లాకుల్లో 5,560 హెక్టార్లలో పూర్తిస్థాయి పరిశోధనలు చేయనున్నా?. 2001లోనే ఇక్కడ ప్రాథమికంగా బంగారం నిక్షేపాల కోసం అన్వేషించగా.. ఓ సంస్థ ఖనిజాన్వేషణ చేసేందుకు లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంది.. కానీ ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. జౌకల ప్రాంతం మాత్రమే కాదు రామగిరి, రొద్దం ప్రాంతంలోనూ బంగారు నిక్షేపాలు ఉన్నాయని గుర్తించారు. ఇక్కడ గనుల్ని వేలం ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం.కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో ఇటీవల బంగారు గనుల్లో ఉత్పత్తి ప్రారంభమైంది. జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బంగారానని వెలికితీస్తోంది. తాజాగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో బంగారు గనులు ఉన్నట్లు గుర్తించారు. గుడుపల్లె మండలం చిగురుగుంట–బిసానత్తం బ్లాక్‌లో బంగారం ఉందని తేల్చారు. ఈ ప్రాంత కర్ణాటకలోని కేజీఎఫ్ ప్రాంతానికి 27 కిలోమీటర్ల దూరంలో ఉండటం విశేషం. ఈ ఏడాది ఈ బంగారు గనుల కోసం టెండర్ల పిలిచి అనంతరం రద్దు చేశారు. తాజాగా మరోసారి టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. మొత్తానికి రాయలసీమలోని కర్నూలు, చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లాల్లో బంగారం బయటపడింది.

# యుగ నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు

**బనగానపల్లె:జులై=11ప్రజాజ్యోతి** రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన రెడ్డి గారి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధికి వెన్నంటి నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు రాష్ట్రంలోనే బనగానపల్లె నియోజకవర్గం రాష్ట్ర అభివృద్ధి సగటు కన్నా ఎక్కువ సగటు సాధించటం మరియు అన్ని విభాగాలలో అత్యున్నత మైనటువంటి ప్రదర్శనను సాధించడం నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో గర్వకారణం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గడచిన ఎన్నో దశాబ్ద కాలం లో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధిని చూపెడుతూ వాటితో పాటుగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పరిశ్రమలత పాటు అనేకమైనటు వంటి ఉపాధి హామీ పథకాల రూపకల్పనతో రాయలసీమకు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధిని చేసి చూపెడుతూ రాయలసీమపై ప్రత్యేక దృష్టిని సాగించినటు వంటి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి బనగానపల్లె నియోజకవర్గం ప్రజానీకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పుకుంటున్నాము రాయల సీమ ఒకప్పుడు కరువు కాట కాలకు వలసలకు నిలయంగా అనే గతాన్ని మారుస్తూ ప్రస్తుతం ప్రపంచ దేశాలకు యుద్ధ విమానాలను ఎగుమతి చేసే కేంద్రంగానూ యావత్ భారత దేశం లో భూమి నుండి బంగారం వెలుకి తీసే ఏకైక రాష్ట్రం అది రాయలసీమలో విస్తరింప చేయడం రాయలసీమ వాసులుగా ఎంతగానో గర్వపడు సందర్భం ఇలా చెప్పుకుంటూ పోతే చిత్తూరు జిల్లాలోని శ్రీ సిటీ నందు రాయల్ ఎన్ఫీల్డ్ మరియు అనేకమైనటువంటి ఏసీ మరియు మొబైల్ ఫోన్లో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం అనంతపురం నందు యుద్ధ విమాల తయారీ వాటితో పాటుగా పవన విద్యుత్ కేంద్రాలను అలానే కర్నూలు జిల్లా నందు బంగారు గనులు మరియు కేంద్ర రక్షణ వ్యవస్థకు సంబంధించినటువంటి డిఆర్డిఓ ను ఏర్పాటు చేయటం వాడితో పాటుగా స్టీలు, సిమెంటు మరియు రిలయన్స్ ఫుడ్ కు సంబంధించినటువంటి అనేకమైన పరిశ్రమను తీసుకురా వటం అలానే కడప నందు కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ నందు అనేకమైనటువంటి ఎలక్ట్రికల్ ఉత్పత్తి పరిశ్రమను ఏర్పాటు చేయడంతో పాటు నీటి సాగుదలకు అనేక వనరుల ను నిర్మించటం తో రాయలసీమ వాసుల ఊహకు అందనటు వంటి అభివృద్ధి ప్రణాళికతో రాయలసీమను ముందుకు తీసుకెళుతున్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి



గారికి రాయలసీమ వాసుల తరపున మరియు బనగానపల్లి నియోజకవర్గ ప్రజలకు తరపున మాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారి హృదయపూర్వక ధన్యవాదాలు

## మృతదేహానికి నివాళులు అర్పించిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె:జులై=11 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన జిల్లెళ్ళ నాగిరెడ్డి సోదరుడు జిల్లెళ్ళ శివరామిరెడ్డి వయసు( 82 సంవత్సరాలు) మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

## నేషనల్ లోకాధాలత్ వచ్చిన కక్ష దారులకు ఉచిత బోజనం ఏర్పాట్లు



**కోవెలకుంట్ల:జులై=11 ప్రజాజ్యోతి** శనివారం కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నేషనల్ లోకాదాలత్ జరిగినందున ఈ కార్యక్రమం కు వచ్చిన కక్షిదారులందరికీ కోవెలకుంట్లలోని కుందు నది ప్రక్కన ఉన్న శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సభ్యులు కచ్చిదారులకు కక్షిదారులందరికీ భోజన ఏర్పాట్లు చేసినారు

## నూతనవదూవరులనుఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:జులై=11ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం బేడబుడగజంగాల కాలానికి చెందిన శ్రీమతి పెద్దవంకుల జంబులమ్మ మరియు రాజన్న దంపతుల ఆహ్వానం మేరకు బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆశీర్వాద రామాలయం నందు జరుగుతున్న వారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## శుభ కార్యానికి హాజరైన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లె:జులై =11 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన శ్రీ గుండ్రా శ్రీను యాదవ్ గారి ఆహ్వానం మేరకు బనగానపల్లె పట్టణంలోని ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని ఉమ్మడి వెంకట్రావు ఆర్వో కు వినతిపత్రం

**శంఖవరం జులై 11 (ప్రజాజ్యోతి న్యూస్) రిపోర్టర్ శ్రీనివాస్** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్) గడువును ఈనెల చివరి వరకు పొడిగించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.కేంద్ర మాజీ మంత్రి, ఎం.ఎం. పల్లంరాజు ఆదేశాల మేరకు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీర్మానం మేరకు ఈరోజు ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ప్రత్తిపాడు నియోజకవర్గ ఆర్వో కి వినతిపత్రం అందజేశారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఈనెల 14వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో గడువును ఈనెల చివరి తేదీ వరకు పొడిగించాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు గడువు పొడిగించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ మేరకు చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్, జిల్లా ఎలక్షన్ అధికారి



కాకినాడ మరియు ఆర్వో ప్రత్తిపాడు గార్లకు కూడా వినతిపత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రశీలో పీసీసీ సభ్యులు ధర్నాలకోట శీను, ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, పెద్దిరెడ్డి వీరబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# కార్మాన్ కొండకు వెళ్లి రూ. 5 వేల వ్యక్తిగత ఆర్థిక సహాయం అందజేత ఏచ్చు రవి





**గిరిజన కుటుంబానికి పరామర్శతో పాటు సేవా కార్యక్రమం నిర్వహించిన గ్రామ శాఖ అధ్యక్షుడు**

**కూనవరం, జూలై 11: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం కూటూరు గట్టు పరిధిలోని కార్మన్ కొండ గ్రామానికి చెందిన కొండరెడ్డి గిరిజన కుటుంబంలోని సూట్రు సమ్మక్క ప్రియా (18) ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న కూనవరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి బాధిత కుటుంబాన్ని స్వయంగా కార్మన్ కొండ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. తన వ్యక్తిగతంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని సమ్మక్క ప్రియా తల్లిదండ్రులు బీములమ్మ, లక్ష్మారెడ్డిలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎచ్చు రవి మాట్లాడుతూ, “ఈ కష్ట సమయంలో మీ కుటుంబానికి అండగా ఉంటాం. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా మా వంతు సహాయం తప్పకుండా అందిస్తాం” అని భరోసా ఇచ్చారు.అనంతరం కూనవరం యూత్ సభ్యులతో కలిసి గ్రామంలోని చిన్నారులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.స్థానికులు ఎచ్చు రవి చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఆపదలో ఆదుకోవడం గొప్ప మానవతా విలువ అని కొనియాడారు.

# ఘనంగా పూదోట లింగావదూత స్వామి ఆరాధన

**ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**

**కొండపేట లింగమూర్తి మఠంలో ప్రత్యేక పూజలు చేసిన బిసి రాజారెడ్డి**

**బనగానపల్లె :జులై=11ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం రవ్వలకొండలో వెలసిన శ్రీ పూదోట లింగావదూత స్వామి వారి ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆరాధన మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ వారు బిసి రాజారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈనెల 10, 11వ తేదీల్లో రెండు రోజుల పాటు శ్రీ పూదోట లింగావదూత స్వామి వారి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ పూదోట లింగ అవధూత స్వామి మొట్టమొదట రవలకొండపై కాలు మోపి తత్వ జ్ఞానాన్ని ప్రచారం చేస్తూ లోక కళ్యాణం కోసం పాటుపడి నీడ లేని నిజ లింగమూర్తిగా ఖ్యాతి పొందారన్నారు. ప్రతియేటా ఆ మహాత్ముని ఆరాధన ను ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుంద



న్నారు. అలాగే ప్రసాద్ స్వామి ఆహ్వానం మేరకు కొండపేట లింగమూర్తి మఠాన్ని సందర్శించి స్వామి వారికి బిసి రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి బిసి రాజారెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ పూదోట లింగావదూత స్వామి ఆలయ కమిటీ సభ్యులు డి.వీరన్న, పల్లె నాగేశ్వర్ రెడ్డి తెలుగు లింగమూర్తి సుధాకర్ ఆర్టీసీ కండక్టర్ రమణమూర్తి, పూజారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో యువతిపై పలుమార్లు అఘాయిత్యం



**కోవెలకుంట్ల:జులై=11ప్రజాజ్యోతి** కోవెలకుంట్లలో ఘోరం.. ప్రేమ పేరుతో యువతిపై అఘాయిత్యం.. ప్రేమ పేరిట వల వేసి యువతిని గర్భవతిని చేసిన బసిరెడ్డి వీధికి చెందిన యువకుడు గోవర్ధన్. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. 6 ఏళ్లుగా యువతితో ప్రేమ వ్యవహారం నడిపిన గోవర్ధన్. ప్రస్తుతం 3 నెలల గర్భవతిగా ఉన్న బాధిత యువతి. పెళ్లి చేసుకోవాలని అడగటంతో ముఖం చాటేసిన ప్రేమికుడు గోవర్ధన్. పెళ్లి చేసుకోలేను.. ఏం చేసుకుంటావో చేసుకో” అంటూ యువకుడి బెదిరింపులు. న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు. బాధితురాలికి అబార్షన్ టాబ్లెట్లు వేసుకుంటే 5 నెలల తర్వాత పెళ్లి చేసుకుంటానని నిందితుడి కండిషన్..

## మృతదేహానికి నివాళులు అర్పించిన కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె :జులై=11 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం జిల్లెళ్ళ గ్రామానికి చెందిన సురబోయిన సామ్యేల్ వయసు( 63 సంవత్సరాలు) గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈకార్యక్రమంలో జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,హుస్సేన్ రెడ్డి,బాల తిమ్మయ్య,లక్ష్మన్న,దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## శిరివెళ్లలో ఈనెల 14న మండల సర్వసభ్య సమావేశం..



**నంద్యాల (శిరివెళ్ల) ప్రజాజ్యోతి :జులై=11** ఈనెల 14వ తేదీ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలిపారు.మండల ఎం పీపీ మహమ్మద్ నాయక్ వసీం అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అభివృద్ధి పనుల సమీక్ష, సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో తాగునీరు ,విద్యుత్, పారిశుద్ధ్యం ,రోడ్లు, వ్యవసాయం, మరియు పాఠశాల తదితర సమస్యలను అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా ఎదుగుతున్నాయా లేదా అనే అంశాలపై తగిన సమాచారంతో మండల స్థాయి అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## రైతులు పంట భీమా నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్**



**హోళగుంద, జూలై 11, ప్రజా జ్యోతి న్యూస్ -** ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన మరియు వాతావరణ ఆధారిత పంటల భీమా పథకాలలో రైతులు తమ పంటల భీమా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్‌లోక్ దళ్ రైతులకు సూచించారు.. వరి పంటకు డిసెంబర్ 31 వరకు, మొక్కజొన్న, కందులు, జొన్న, ఆముదం, ఎర్ర మిరప, కొర్ర, సజ్జలు మరియు ఉల్లి వంటి పంటలకు డిసెంబర్ 15 వరకు గడువు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే, వాతావరణ ఆధారిత పంటల భీమా (ప్రత్తి, వేరుశనగ, టమాటా) కింద నమోదుకు జూలై 15 ఆఖరి తేదీ అని అన్నారు.రైతులు తమ సమీప బ్యాంక్, కో-ఆపరేటివ్ సొసైటీ, కామన్ సర్వీస్ సెంటర్, ఇండియా పోస్ట్, లేదా ఇన్సూరెన్స్ ప్రతినిధుల ద్వారా ప్రీమియం చెల్లించి భీమా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. గమనిక: ‘ఈ-క్రాప్’ లో నమోదు చేసిన పంట మరియు బ్యాంకులో తీసుకున్న పంట రుణం వివరాలు తప్పనిసరిగా ఒకేలా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహమ్మారి అమ్మవారి విరమణ దీక్ష ఉత్సవంలో పాల్గొన్న శ్రీమతి మామిడి దుర్గ వైష్ణవి భార్గవి.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం బూరగాం ఉత్సవ కమిటీ సభ్యులకు 10,000/- నగదు విరాళాన్ని అందించారు పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో నిర్వహించిన శ్రీ మహమ్మారి అమ్మవారి విరమణ దీక్ష ఉత్సవంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు మామిడి సాయి గణేష్ సతీమణి దుర్గ వైష్ణవి భార్గవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు సహకారంగా ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.10,000/- నగదు విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు,పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలి.

కూనవరం ప్రజలకు స్టైకర్ రుణాలు అందించాలి

-- చైర్మన్ బురగం శ్రీనివాసరావుకు టీడీపీ నేతల వినతి"

గిరిజన రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరిన నాయకులు



**కూనవరం , జూలై 11: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కొండ్రరాజుపేట పంచాయతీ పూసుగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర స్టైకర్ చైర్మన్ బురగం శ్రీనివాసరావును పోలవరంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొండ్రరాజుపేట పంచాయతీలోని ఎస్టీ పోలవరం నిర్వాసితులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి భూమికి భూమి ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని తెలిపారు. వెంటనే నిర్వాసితులకు భూమికి భూమి కేటాయించి న్యాయం చేయాలని కోరారు.అదే విధంగా కూనవరం మండల ప్రజలకు స్టైకర్ రుణాల ద్వారా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చంద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కారక సర్వేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కూర సింగయ్య, సీనియర్ నాయకులు కారం రత్తయ్యతో పాటు పూసుగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు."పోలవరం నిర్వాసితుల హక్కుల సాధనతో పాటు గిరిజన రైతులకు ఆర్థిక బలం చేకూర్చే చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు."

## ట్రాక్టర్ డ్రైవర్లు వాహానానికి సంబంధించి లైసెన్సు,పత్రాలు తప్పనిసరి!..

ఎస్సై ఎస్.డి.సాధిక్!..



**వి.ఆర్.పురం,జూలై11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ట్రాక్టర్ డ్రైవర్లు, వాహానానికి సంబంధించి సరైనధ్రు వపత్రాలు,లేకుండా వాహానాలు నడిపితే,వాహానాన్ని సీజ్ చేసి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కి,రిపోర్ట్ చేస్తామని, వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.డి సాధిక్, హెచ్చరించారు. శనివారం మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో,ఆయన మాట్లాడుతూ, మండలంలో ఉన్నటువంటి వాహాన దారులు అదేవిధంగా ట్రాక్టర్ డ్రైవర్లకు, హెచ్చరిక జారీచేశామని సూచించారు.సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనం నడిపితే ఆ వాహనాన్ని సీజ్ చేసి,ఎం.వి.ఐ,కి రిపోర్ట్ పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహానాలు వేగంగానడపడం ధ్రువపత్రాలు లేకుండా వాహానంనడపడం చట్టప్రకారం నేరం,మని హితవు పలికారు.సరైన ధ్రువపత్రాలు ఉండి హెల్మెట్ ధరించి వాహానాన్ని తక్కువస్పీడ్, తోనడిపితే ఇబ్బందులు లేవన్నారు.ఎవ్వారైనా అతిక్రమించినడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నంద్యాల : శ్రీశైలం ఆలయ ఈఈ సర్వీస్ రికార్డుల్లో గందరగోళం



**నంద్యాల (శ్రీశైలం) ప్రజాజ్యోతి:జులై=11** 1993లో వర్క్ ఇన్స్పెక్టర్ హోదాలో కరీంనగర్ నుంచి శ్రీశైలానికి బదిలీపై వచ్చిన నరసింహారెడ్డి నరసింహారెడ్డికి వరుసగా పదోన్నతులు ఇచ్చిన అధికారులు.రాష్ట్ర విభజన నిబంధనలు పట్టించుకోకుండా ఈఈ గా ప్రమోషన్. పదవీ విరమణ అనంతరం, రికార్డులు సరిగా లేవని గుర్తించిన శ్రీశైలం ఆలయ ఇఒ తప్పు జరిగిందని గుర్తించినా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసిన అధికారులు. దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతి కోసం శ్రీశైలం ఆలయ అధికారులు, ఇఒ శ్రీనివాసరావు లేఖ

# అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు !



**కోవెలకుంట్ల:జులై=11 ప్రజాజ్యోతి** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య,, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య,, రాయలసీమ కళా వేదిక,, కోయిలకుంట్ల తాలూకా యువ సమాఖ్య ఆధ్వర్యంలో,,, తెలంగాణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నాగన్న ఈనెల మూడో తారీఖున ఖమ్మంలో అనారోగ్యంతో మరణించడం జరిగినది. అందుకు ఈరోజు వారికి సంస్మరణ సభను కోయిల్కుంట్ల గాంధీ సెంటర్లోని జివి. కొండారెడ్డి గ్రంథాలయంలో నిర్వహించడం జరిగినది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి అరుణోదయ కామ్రేడ్ నాగన్న కు విప్లవ జోహార్లు ప్రజా కళలు వర్ధిల్లాలి ఫాసిస్ట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వర్ధిల్లాలి అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేయడం జరిగినది,. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల అరుణోదయ జిల్లా సెక్రటరీ అప్పపోగుచిన్న సుబ్బయ్య, సభ్యులు కాశీ పురం రాజు,, అలవకొండ రాజు,,, రాయలసీమ కళా వేదిక నాయకులు గుళ్ళద గంగన్న,, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు కరీం బాషా,, బాలయ్య,, యుసమాఖ్య నాయకులు సుబ్బా రెడ్డీ,, రాంపుయ్య,, కామ్రేడ్ జివి కొండా రెడ్డీ స్మారక గ్రంథాలయం నిర్వాహకుడు జగన్,, వడ్డెర సంఘం నేత సుబ్బరాయుడు,,మరియూ మైనార్టీ నాయకులు మాసుశీ,,గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ గత 50 సంవత్సరాలుగా అరుణోదయ సాంస్కృతిక ఉద్యమం విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ పీడిత ప్రజల గొంతునై ప్రజల వానిని పాటల రూపంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు వరుసలో ఉండేవారు. ఆయన ఎమర్జెన్సీ కాలంలో కూడా పార్టీలో పని చేయడం జరిగినది. ఆయన విప్లవ ఉద్యమంలో అనేక ఆటుపోట్లకు ఆర్థిక ఇబ్బందులకు గురి అయిన ఎక్కడ రాజకీయంగా బలహీన పడకుండా రాజకీయ చైతన్యంతో పార్టీ సిద్ధాంతాన్ని ఆశయాలను మరణించేవరకు ఆచరించి కొనసాగడం జరిగినది. ఆయన మరణం అరుణోదయ సాంస్కృతిక ఉద్యమానికి విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకెళ్లడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని తెలపడం జరిగినది..ఈ కార్యక్రమంలో స్థానిక అరుణోదయ సంస్కృతి సమాఖ్య కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబాలతోనే సుస్థిర భవిష్యత్తు

**కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యంపై డా. శ్రీదేవి సూచనలు**

**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా**

**గౌరిదేవిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**




**ఎటపాక, జూలై 11 (ప్రజాజ్యోతి):**ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గౌరిదేవిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డా. శ్రీదేవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ అవసరం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. శ్రీదేవి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, పర్యావరణ సమస్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవ సందేశమైన "సమాన అవకాశాలు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు, శక్తివంతమైన యువతతో సుస్థిర భవిష్యత్తును నిర్మిద్దాం" అనే అంశాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, యువతకు మెరుగైన ఆరోగ్య సేవలు, బాలికల విద్య, మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి దంపతులు తమ కుటుంబ పరిమాణంపై స్వతంత్రంగా, బాధ్యతాయుతంగా నిర్ణయం తీసుకునే హక్కు కలిగి ఉండాలని, వారికి అవసరమైన సమాచారం, సలహాలు, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా. శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరిదేవిపేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిరోగమనం పుస్తకావిష్కరణ (సిపిఎం) డోన్




**డోన్ (ప్రజా జ్యోతి) జూలై 11**నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, బిజెపి పార్టీ, ప్రధాన మంత్రినరేంద్ర మోడీ పరిపాలనతప్పులను ఎత్తిచూపుతూ, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడునుంచి12 సంవత్సరాల కాలంలో చేసినదని వివరిస్తూ 'పుష్కరకాల మోడీ పాలనలో తిరోగమనం' పుస్తకావిష్కరణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, మండల కార్యదర్శి రామాంజనేయులు,పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్,శివరాం, షేమిమ్ బేగం చేతులు మీదుగా ఆవిష్కరణ జరిగింది సందర్భంగా మాట్లాడుతూ 2020- 26 మధ్య ఆరేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం ప్రచారం కోసం 2,586 కోట్ల రూపాయలు చిల్ల పెంకుల్లాశ్రీ ఖర్చు చేసింది. మోడీ సమర్ధవంతమైన, గొప్ప పాలకుడనీ, దేశదేశాల అధినేతలు మోడీను విశ్వగురువుగా పరిగణిస్తారని ప్రజానీకాన్ని నమ్మించడానికి రాత్రీ ,పగలూ శక్తివంచన లేకుండా సాగుతున్న ప్రచార హోరును ఈ పుస్తకం పటాపంచలు చేస్తుంది. 'సబ్ కే సాథ్ సబ్ కా వికాస్' నినాదం పేరిట దేశప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా చూస్తానని అధికారం చేపట్టిన మోడీ నాయకత్వం లోని బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఆచరణలో కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ప్రజల మీద పన్నులపై పన్నులు విధిస్తూ వారివారి ఆదాయాలను పీల్చి పిప్పి చేస్తుందని బట్టబయలు చేస్తుంది ఈ పుస్తకం అని వారు తెలిపారు.నిత్యావసరాల ధరలు 300 శాతం పెరిగాయని, గత పన్నెండేళ్లలో ప్రజల నుండి 329 లక్షల కోట్ల రూపాయల అధిక పన్ను వసూళ్లకు పాల్పడిందని, మోడీ ప్రభుత్వం చేసిన అప్పులు 191 లక్షల కోట్లకు ఎగబాకి 140 కోట్ల మంది భారతీయులపై తలకు 1.80 లక్షల అప్పు మిగిల్చిందని, ఏటా 2 కోట్ల ఉద్యోగాల వాగ్దానం ఒట్టి బూటకమని, నిరుద్యోగం 25 శాతానికి పెరిగిందని, గత పన్నెండేళ్లలో ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షలు, నియామకాల ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాలు 70 కి పైగా లీక్ అయ్యి విద్యార్థులు, ఉద్యోగార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుకున్నదని, మహిళలు, దళితులు, మత మైనారిటీలపై దాడులు పెరిగి మత సామరస్య భావన పెను ప్రమాదంలో పడిందనీ ససాక్ష్యంగా తెలియచెప్పే పుస్తకం ఇది అన్నారు.96 పేజీల ఈ పుస్తకం వెల కేవలం వంద రూపాయలు మాత్రమే. వేల కోట్ల రూపాయలు వెచ్చించి మోడీ ప్రభుత్వ పుష్కర కాల పాలన 'న భూతో న భవిష్యతి' అన్న రీతిలో సాగిస్తున్న ప్రచార హోరు అంతా పైన పటారం లోన లోటారం అని తేల్చి చెప్పే ఈ పుస్తకాన్ని విరివిగా ఆదరిస్తారని ఆశిస్తున్నాం.అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మద్యంసేవించి వాహానం నడిపినా!..

మైనర్లు డ్రైవ్ చేసినా!..

వాహానాలకు సరైనవా హానధ్రువపత్రాలు లేకున్నా!..

చర్యలు తప్పవు!..

ఎస్సై ఎస్.డి.సాధిక్!..



**వి.ఆర్.పురం,జూలై 11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, మండలంలోని, వాహన దారులు, ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా అన్ని చెల్లుబాటయ్యే వాహాన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని,మైనర్లు డ్రైవింగ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసులకు సహాకరించాలని, వరరామచంద్రాపురం, ఎస్సైఎస్.డి. సాధిక్, సూచించారు.శనివారం వాహాన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆటో డ్రైవర్లుకు, ట్రాక్టర్ డ్రైవర్లకు తగు సూచనలు చేశామన్నారు.సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహానాలు నడిపేతే, చర్యలుతప్పవని హెచ్చరించారు.ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అటువంటి వాహానాలను సీజ్చేసి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం.వి.ఐ)కు నివేదిక పంపడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. అధికవేగంతో వాహానాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (పి.యు.సి) వంటి అవసరమైన ధ్రువపత్రాలు లేకుండావాహానాలు నడపడం చట్ట రీత్యా నేరమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహానాలు నడిపితే శిక్ష తప్పదని స్పష్టం చేశారు. వాహాన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,అన్ని చెల్లు బాటు అయ్యే ధ్రువపత్రాలతోనే వాహానాలు డ్రైవ్ చేసి, సహాకరించాలని కోరారు.రోడ్డు భద్రతానియమని బంధనలు పాటించాలని, లేని పక్షంలో చట్టం తనపనితను చేస్తుందని తెలిపారు. ఏదిఏమైనా నిబంధనలకు లోబడి నడుచుకోవాలని వివరించారు. పోలీసులకు సహారించాలనికోరారు.

# పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట!..

**పెద్దమ్మట్టపల్లి -- నర్సింగపేట రోడ్డును తక్షణమే నిర్మించాలి!..**
**నిర్మించకుంటే ప్రజాందోళన తప్పదు!..**
**సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పేన కిరణ్!..**





**వి.ఆర్.పురం,జూలై11(ప్రజాజ్యోతి ప్రతినిధి)** అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వాల ఉదాసీనత పై,సి.పి.ఎం,పార్టీ శ్రేణులు మండి పడ్డారు. మండలంలోని పెద్దమ్మట్టపల్లి గ్రామం,నుండి నర్సింగపేట, వరకు ఉన్న రోడ్డును 5,సంవత్సరాల క్రితం త్రవ్వి వదిలేసిన, పూర్తిగా శిథిలావస్థకు చేరిన, బి.టి,రోడ్డును అధికారులు,ప్రభుత్వం తక్షణమే పునర్నిర్మించాలని, సి.పి.ఎం, పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పేన కిరణ్,డిమాండ్ చేశారు. శనివారం కుంజవారిగూడెం గ్రామంలో ములకనపల్లి, జోన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల వైఖరిని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. చాలా కాలంగా ఈరహాదారి తీవ్రనిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డంతా పెద్ద,పెద్ద, గుంతల మయంగా మారి,కనీసం నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారైందని మండిపడ్డారు. నిత్యంప్రమాదాలు జరుగుతూ, వాహన దారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని, ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి, కానీ గిరిజన గ్రామాల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగాఉంది. గత ప్రభుత్వం ఈరహాదారిని తవ్వివదిలేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని, ఆరోపించారు.? ప్రజాసమస్యలను గాలి కొదిలేసిన ప్రభుత్వ వైఖరిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు,సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తు వీడి, యుద్ధ ప్రాతి పదికన ఈరోడ్డు నిర్మాణపనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెద్దమ్మట్టపల్లి – నర్సింగపేట,బి.టి,రోడ్డును నిర్మించకపోతే, సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులను, స్థానిక ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ప్రజాందోళనలు, రాస్తారోకోలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో, సి.పి.ఎం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, పల్లపు వెంకట్,మండల ఎం.పి.పి కారం. లక్ష్మి,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు కారం. సుందరయ్య, వడ్లది రమేష్, గుండిపూడి.లక్ష్మణరావు,చీరపుతాతబాబు రెడ్డి,జల్లి సత్యనారాయణ, సవలం మారయ్య, మోసం సత్యనారాయణ, కళ్యాణ్, శాంతిరాజు, అశ్వని,రోజా, అర్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పర్యవేక్షణలో!..నివాస స్థలాల పరిశీలించేందుకు!..పోలవరం నిర్వాసితులు తరలి వెళ్లారు!..



**వి.ఆర్.పురం,జులై11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, బి.సి, కాలనీ,వడ్డిగూడెం కాలనీ,పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులు,శనివారం రెండు బస్సుల్లో,సుమారు130 మంది ఆంధ్రప్రదేశ్రాష్ట్రంలోని, ఎన్టీఆర్, జిల్లా, తిరువూరు, దగ్గరలో పోలవరం, నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కోసం, భూములు చూడటానికి, వెళ్లారు. అక్కడ పుట్రేల,దగ్గర వేమి రెడ్డిపల్లిలో, రోలుపడి, దగ్గర, ముష్టికుంట్ల, దగ్గర, మేడురు దగ్గర, పెద కోమిరిలో భూములను అధి కారులు చూపించటం జరిగిందని నిర్వా సితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డివో, కుమార్, తహసీల్దార్ చంద్ర మౌళి, ఆర్.ఐ మోహన్ కుమార్, మండల సర్వేయర్ గోపాలకృష్ణ, వి.ఆర్.వో, వెంకటేశ్వర్లు, వి.ఆర్.ఓ,భవాని,నిర్వాసిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలు పరిష్కరించాలని జనతా వారిదిలో వినతపత్రం అందించిన బిజెపి నాయకులు



**తాళ్లపూడి, జులై 10, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జనతా వారిది కార్యక్రమం శుక్రవారం జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి మండలం నుంచి వేగేశ్వరపురం గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్య, డ్రైనేజ్ సమస్య ,తిరుగుడు మెట్ట గ్రామం నుంచి కొవ్వాడ కాలువ వంతెన సి సి రోడ్, బస్సు సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలపై పూర్తి నివేదిక తయారుచేసి ఎమ్మెల్సీ సోము వీర్రాజు కి అందించినట్లు మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, పామర్తి పవన్ కుమార్ తెలిపారు

# స్వచ్ఛ సేవ భారత్ ట్రస్ట్ సేవలు అభినందనీయం. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 11.** స్వచ్ఛ సేవ భారత్ ట్రస్ట్ సేవలు ఎంతో అభినందనీయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక అన్నారు. స్థానిక ముఖదారమ్మ ఆలయం వద్ద స్వచ్ఛ సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ స్వచ్ఛ సేవ భారత ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రావూరి సుధ రాజకీయంగా సమాజ హిత కార్యక్రమలు చేపడుతూ సేవా పరంగా, వైద్యపరంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలు ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ను జన సంజీవని జనరిక్ మందులషాపులు ఉపయోగించుకోవాలని రేణుక కోరారు. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఈ శిబిరంలో సుమారు 250 మంది కి వైద్య పరీక్షలు జరిపారు. అనంతరం రోగులకు ఉచితంగా బీపీ షుగర్ టెస్టులు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ రావూరి సుధ, ఉన్నమట్ల కబర్ధి,అల్లూరి పద్మావర్మ, యర్రంశెట్టి పద్మారావు, కొల్లి కొండ ప్రసాద్, జక్కంపూడి కుమార్,వేరుకొండ దుర్గాప్రసాద్, గవర పవన్,మల్లవోలు సురేష్,చెరుకూరి శ్రీనివాస్, నాళం బాబీ,దొంగ కుమార్,కుక్కల కేశవరావు, చినమిల్లి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**కాకినాడ జిల్లా జూలై 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో నిర్వహించిన ఐసీటీసీ (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలను ఆయన పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇటువంటి ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకుని అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని,వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం ఉంటుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర సత్యనారాయణ,జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జయరాం,వైద్య సిబ్బంది,ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జి యస్ రావు మృతి నేడు అంత్యక్రియలు



**తాళ్లపూడి, జూలై 11, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజక వర్గ మాజీ శాసనస భ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి ప్రెసిడెంట్ గా సేవలందించిన జి.యస్ రావు హైదరాబాదులో శనివారం తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే జి .శ్రీనివాస్ నాయుడు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఆయన పార్థివదేహాన్ని నిడదవోలు పార్టీ కార్యాలయం లో ఉంచుతామని అనంతరం అంతిమ యాత్రగా బయలుదేరి స్వగ్రామమైన పెద్దేవంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలిపారు. జి.ఎస్.రావు మృతి పై నియోజకవర్గంలోని నాయకులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మరో మూడు నెలలు పట్టు పొడిగించాలని:ఆర్డీవోకు సిపిఐ విన్నతి




**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లో భారత్ ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో అర్హులైన ఓట్లు గల్లంతు, ఫారాల నింపడంలో ఇబ్బందులు, బిఎల్వోల అలసత్వం మరియు రాజకీయ ప్రమేయం ప్రధాన సమస్యలు వెలుగుచూస్తున్నాయి. ఈనెల 14వ తేదీకి రాష్ట్రంలో ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవుతుం దని ప్రకటించారు. గడువు ముగింపు దశకు చేరుకున్న ప్పటికీ ఇంకా చాలామంది ఓటర్లు వివరాలు నమోదు కాకపోవడం ఆందోళన కలిగిస్తుంది. కావున ఎస్ ఐ ఆర్ సవరణను మరో మూడు నెలలపాటు పొడిగించలని శనివారం మున్సిపల్ కార్యాలయం నందు సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించి ఆర్డిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ సర్వే మరో మూడు నెలల పాటు పొడిగించాలని, 2002 ఓటర్ లిస్ట్ ప్రకారం చేపట్టిన సర్వే ప్రకారం కాకుండా భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని ఆధార్ కార్డు ఆధారంగా తీసుకొని ఎస్ఐఆర్ లో ప్రక్రియలో ఓటర్లు నమోదు చేయాలని ఆర్డీవోని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయు లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ఏఐటియుసి మండల నాయకులు ఈశ్వరయ్య, ఏఐటీయూసీ నాయకులు మల్లయ్య, ప్రజానాట్య మండలి నాయకులు కుల్లాయి స్వామి,,సిపిఐ నాయకులు దౌల, ట్రాన్స్కో హమాలి యూనియన్ గురుస్వామి, మిల్లు హమాలి యూనియన్ నాయకుల చిదంబరం, ఆటో యూనియన్ నాయకుల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల సాకారం

**- ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు సహకారంతో హామీ నెరవేర్పు**
**- పిట్టవాని పాలెం గ్రామానికి తారు రోడ్డు పనులు ప్రారంభం**
**- పనులను ప్రారంభించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**
**- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు , రైతులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ పరిధిలో పొట్టవాని పాలెం గ్రామస్తులు చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులు శనివారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రహదారి నిర్మాణం చేపడతామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఇచ్చిన హామీని ఈ పనులకు శ్రీకారం చుట్టి నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పిన్నింటి భానోజీ నాయుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ తారు రోడ్డు రహదారి నిర్మాణంతో పిట్టపాలెం నాగం పాలెం వేణుగోపాలపురం గుమ్మడం తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలకు మరింత సులభతరం కానున్నాయన్నారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల రూపురేఖలు మార్చి ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణం ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు , రైతులు ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పిన్నింటి భానోజీ నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 15న భీమవరంలో జరిగే ఆక్వా రైతుల సభ విజయవంతం చేయాలి

**-ముదునూరి**



**కాకినాడ జిల్లా జూలై 11 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 15న భీమవరంలో నిర్వహించనున్న ఆక్వా రైతుల సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల హరి గోపాల్ (గోపి) ఆధ్వర్యంలో శనివారం పాలకొల్లు నియోజకవర్గంలోని ఆక్వా రైతులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా హాజరై సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మురళీకృష్ణంరాజు,పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరు ఉమాబాల, కార్యక్రమ సమన్వయకర్త చింతలపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలవనున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, దత్తాత్రేయ వర్మ, మాజీ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్ చెల్లం ఆనంద్ ప్రకాశ్,పార్లమెంట్ కార్యదర్శి ఎడ్ల తాతాజీ,జెడ్పీటీసీలు నడపన గోవిందరాజులు నాయుడు, గుంటూరు పెద్దిరాజు,ఎంపీపీలు ఇనుకొండ ధనలక్ష్మి, సుమాంజలి, పాలకొల్లు టౌన్ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, పాలకొల్లు మండల అధ్యక్షుడు పెనుమత్స యేసురాజు, ఎలమంచిలి మండల అధ్యక్షుడు ఉత్సుల స్టాలిన్, పోడూరు మండల అధ్యక్షుడు కొర్రపాటి వీరాస్వామి,రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్ర జయసరిత, రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ ప్రధాన కార్యదర్శి మద్ద చంద్రకళతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా,డెంగ్యూ,అరికట్టేందుకు దోమతెరలు దోహదపడతాయి!..

ఎం.పి.పి కారం లక్ష్మీ!..



**వి.ఆర్.పురం,జులై11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మలేరియా, డెంగ్యూ,అరికట్టేందుకు దోమతెరలు అవసరం ఎంతైనా ఉందని, వరరామచంద్రాపురం, మండల ఎం.పి.పి,కారం లక్ష్మీ, అభిప్రాయపడ్డారు. శనివారం, వరరామచంద్రాపురం మండలం రేఖపల్లి పంచాయతీ, ఉమ్మడివరం గ్రామంలో, దోమతెరలు,ఎం.పి.పి కారం లక్ష్మీ,చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.పి.పి కారం లక్ష్మీ, మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ, ప్రతీ కుటుంబసభ్యులు విధిగా, దోమతెరలు ఉపయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రేఖపల్లి పి.హెచ్.సి డాక్టర్ నీలుఫర్,పంచాయతీ సెక్రెటరీ దుర్గా ప్రసాద్, జీడిగుప్ప వైద్యాధికారి,వివిధ పార్టీల నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ముద్రగడ ఆరోగ్యంపై ప్రత్యేక పూజలు..

## వాడపల్లి,ద్వారక తిరుమలలో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యుల ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా జూలై 11( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడికి చెందిన వాకర్స్ క్లబ్ సభ్యులు పార్టీలకు,కులమతాలకు అతీతంగా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు ఏలూరు జిల్లా ద్వారక తిరుమల (చిన్న తిరుపతి) శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి ముద్రగడ త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.నీతి,నిజాయితీతో ప్రజా సేవ చేసిన ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్య ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు పెంటకోట మూర్తి,అధ్యక్షుడు నైదాన రఘు,కిర్లంపూడి మండల బీజేపీ అధ్యక్షుడు శరకణం రాజబాబు,నక్కా అప్పలరాజు, సంగన వెంకటేశ్వరరావు, దాడి పెద్దబుజ్జి,గోడే శేఖర్, గోడే బుజ్జి, శరకణం తాతాజీ,దాడి కాశి,డాక్టర్ రాంబాబు,డాక్టర్ మహేష్,కరణం శ్రీను,రాపేటి సుబ్బారావు,కురుమళ్ల నూకరాజు ముదిని త్రిమూర్తులు,గొంప లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

**- పొందూరు లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- శిబిరాన్ని ప్రారంభించిన ఎస్. ఐ సత్యన్నారాయణ**







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు లో వెంకటేశ్వర రెసిడెన్షియల్ వద్ద శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి వారిచే ఇన్ స్ట్రా సెలబ్రిటీ సాగరిక , గ్రామ యువత ఆధ్వర్యంలో రకదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 25 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్. ఐ సత్యన్నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమైన గొప్ప సేవ అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం ఎదురుచూస్తున్న రోగులకు యువత చేసే ఈ సేవ ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. నేటి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని ఇన్ స్ట్రా సెలబ్రిటీ ఆదర్శంగా నిలిచిందన్నారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు ,ప్రజల్లో చైతన్యం కల్పించే విధంగా దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మురళీ కృష్ణ సామాజిక సేవకులు,ఆర్.ఎం.పి డాక్టర్ లుకలాపు రాము ,జబర్దస్త్ ఆర్టిస్ట్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 391 సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**మస్తానయ్యస్వామివారి కృపతో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది: కేశప్ప, పాండు**



**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన హజరత్ మస్తానయ్య స్వామి 391 దర్గా ఉరుసు సందర్భంగా పాత గుంతకల్లు మస్తానయ్య స్వామి దర్గా వంశపార సేవకులు బాబు రెడ్డి, దర్గా డెవలప్మెంట్ సేవా కమిటీ అధ్యక్షులు సుంకన్న సెక్రటరీ పాండు ట్రెజరర్ ధనుంజయ, కేశప్ప 391 ఉరుసు ను పురస్కరించుకొని గత 14 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం శనివారం దర్గాలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించా రు. ఈ సందర్భంగా కేశప్ప పాండు మాట్లాడుతూ మస్తానయ్య స్వామి ఆశీస్సులతో గత 14 సంవత్సరాల నుండి వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న మరియు పట్టణ స్వామివారి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయటం చాలా సంతోషంగా ఉందని స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని కోరుకుంటున్నా ము ఈ సేవా కార్యక్రమాలు స్వామివారి కృపతో మును ముందు కూడా మస్తానయ్య స్వామి దర్గా డెవలప్మెంట్ మరియు సేవా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తులకు చేపడుతామని తెలుపుతు న్నారు.

# గుంతకల్లు నియోజకవర్గంలో ఆయకట్టుకు నీళ్లు ఇవ్వండి

**లేదంటే సీఎం పర్యటన సభలో నల్ల జండాలతో నిరసన తెలుపుతాం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్**




**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా పరివాహక ప్రాంతంలోని అన్ని మండలాలకు కృష్ణా జలాలు ఆయకట్టుకు నీరు కేటాయిం చినప్పటికీ గుంతకల్లు నియోజకవర్గం లోని ఆయ కట్టుకు నీళ్లు ఇవ్వలేదనీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ మరియు ఇతర రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తే,కేవలం మూడు చెరువులకు మాత్రం నీళ్లు అందించినారు. గత పది సంవత్సరాలుగా వజ్రకరూరు గుంటకల్, పామిడి మండలాలకు రాగులపాడు కాలువ నుండి నీరు ఇవ్వాలని ఆందోళన చేస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017లో ఆయన పుట్టినరోజు కానుకగా పామిడి సభలో రాగులపాడు కాలం నుండి మూడు మండలాల్లోని చెరువులకు,చెక్కు డ్యాం ల కు కుంటలకు,కృష్ణా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ అప్పటి ప్రభుత్వము అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చి దిగిపోయింది. మరల అధికారంలోకి వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం ఫైనాన్షియల్ అప్రూవల్ ఇచ్చి టెండర్ కూడా పిలిచినది. కానీ నిధులు ఉన్నందువల్ల భూసేకరణ జరగలేదునీ అన్నారు. పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరల రైతులు సిపిఐ ఇతర రాజకీయ పార్టీలు రైతు సంఘాలు మంత్రులను కలిసి ఎమ్మెల్యే ద్వారా పనులు చేపట్టాలని ఒత్తిడి తీసుకురావడం జరిగింది.మార్చి నెలలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పది రోజులు పాటు అన్ని గ్రామాల రైతులు సామూహిక దీక్షలు చేపడితే స్థానిక ఎమ్మెల్యే జయరాం ముఖ్యమంత్రితో మాట్లాడినా ను, రాగు లపాడు కాలువకు నిధులు ఇచ్చేదాని కి అంగీ కరించినాడు. భూసేక రణ ప్ర ప్రక్రియ పూర్తి చేసి జూలై నెలలో పనులు చేపడతా మని గట్టిగా హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఎటువంటి నిధులు రాలేదునీ మండిపడ్డారు. అందువల్ల ఆగస్టు నెలలో ఉరవకొండ నియోజకవర్గం పర్యటనకు ముఖ్యమంత్రి వస్తున్నట్లు తెలిసింది. ఆ సభలో అన్ని గ్రామాల రైతులను సమీకరించి నల్ల జెండాల తో నిరసన తెలపాలని సిపిఐ పార్టీ నిర్ణయించిందినీ అన్నారు. ముఖ్యమంత్రి పైన వ్యతి రేకంతోనో, రాజకీయంగానో మా పార్టీ ఆందోళన చేపట్టడం లేదునీ ఈ కేవలం రైతుల పక్షాన నిలబడి కాలువకు నిధులు రాబట్టడానికి ఈ ఆందోళనకు నిర్ణయం తీసు కున్నామునీ అన్నారు. కావున ప్రభుత్వం ఇప్పుడైనా స్పందిం చి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు లు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ గడువు పెంచాలి

**: బీజేపీ నేత చిట్టా మధు**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ముగుస్తున్న నేపథ్యంలో అధికారులు డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేయాలని, అలాగే గడువు సమయాన్ని మరికొంత కాలం పెంచాలని బీజేపీ నాయకుడు చిట్టా మధు డిమాండ్ చేశారు.గత జూన్ 15వ తేదీ నుండి ప్రారంభమైన ఈ ఓటర్ల సవరణ ప్రక్రియ ఈనెల జూలై 14తో ముగియనుంది. ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలో బూత్‌ల వారీగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయినప్పటికీ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారులు మరింత వేగంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

**మూడు రోజులే సమయం ఉంది**

.ఓటర్ల జాబితా సవరణకు కేవలం మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందని చిట్టా మధు గుర్తుచేశారు. నియోజకవర్గంలో ఇంకా ఓటు నమోదు కానివారు, ఇళ్లు మారినవారు, అడ్రస్ మార్పులు ఉన్నవారు, వలస వెళ్లినవారు మరియు చనిపోయిన వారి వివరాలను క్షుణ్ణంగా సేకరించాల్సి ఉందన్నారు. అధికారులు ఈ 'సర్' ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఓటర్ల సవరణ ప్రక్రియలో జిల్లాలోనే పిఠాపురం నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎదురొడ్డి కళింగళ్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ కు గొల్లప్రోలు రైతుల వినతి**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ఆయకట్టు పరిధిలోని ఎదురొడ్డి కళింగళ్‌కు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని పలువురు రైతులు కాకినాడ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు.పిఠాపురం 'పాడా' కార్యాలయంలో నిర్వహించిన "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా గొల్లప్రోలుకు చెందిన పలువురు రైతులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను సుదీర్ఘంగా వివరించారు.పట్టణ శివారు టోల్ గేట్ సమీపంలో ఉన్న ఎదురొడ్డి కళింగళ్ ఆధారంగా సుమారు 200 ఎకరాల పైగా భూమి సాగవుతోందని ఈ కళింగల్ శిథిలావస్థకు చేరుకుని చాలా సంవత్సరాలు కావడంతో సాగు సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నట్లు రైతులు వాపోయారు. కళింగల్ వెంటనే మరమ్మతులు చేయకపోతే పంటలకు నీరందే పరిస్థితి కష్టమై ప్రస్తుత తొలకరి వ్యవసాయం రైతులకు కష్టసాధ్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే కలెక్టర్ స్పందించి కళింగళ్‌కు రిపేర్లు చేయించడంతో పాటు అవసరమైన బల్లలను ఏర్పాటు చేయాలని కోరారు.

**జాతీయ రహదారిపైకి వరద నీరు:**

ఎదురొడ్డి కళింగల్ నుండి నక్కలఖండి వరకు గల భాడవ కాలువలో పెద్ద ఎత్తున పూడిక పేరుకుపోవడం వల్ల సాగునీరు సక్రమంగా అందడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అంతే కాకుండా,వర్షాలు పడి నీరు అధికంగా వచ్చినప్పుడు ఆ వరద నీరంతా జాతీయ రహదారి 216 పైకి ప్రవహిస్తోందని వివరించారు.ఈ కాలువలో పూడిక తీయడం ద్వారా సుమారు 200 ఎకరాల పంట పొలాలకు సక్రమంగా సాగునీరు అందడమే కాకుండా ఎదురథడ్డి,పిడిందొడ్డి ఆయ కొట్టు పరిధిలోని దాదాపు 500 ఎకరాలకు వరద ముంపు తగ్గుతుందని స్పష్టం చేశారు.అలాగే పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ గట్టు జారకుండా సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. తక్షణమే ఎదురథడ్డి కళింగల్ కు రిపేర్లు చేయించి బాడవకాలములో పూడిక తీయించాలని రైతులు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో ఆత్మ మాజీ చైర్మన్, లస్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొసిరెడ్డి రాజా,మొగలి రాంబాబు పలువురు రైతులు ఉన్నారు.

## గొల్లప్రోలులో ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్ట్ పునరుద్ధరించాలని కోరుతూ దక్షిణ కోస్తా రైల్వే జిఎమ్ కు వినతి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు రైల్వే స్టేషన్ ల్ రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టును పునరుద్ధరించాలని కోరుతూ దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాదుర్ కు పలువురు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సామర్లకోట రైల్వే స్టేషన్ విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను గొల్లప్రోలుకు చెందిన పలువురు కలసి సమస్యలను విన్నవించారు. 2018 సంవత్సరంలో బోగీల సంఖ్యను పెంచడం వల్ల ప్లాట్ఫామ్ పొడవు సరిపోకపోవడంతో ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకొని బొకారో, సింహాద్రి, రాయగడ ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దు చేసారని వివరించారు. ప్లాట్ ఫామ్ ఆధునీకరణ పనులు పూర్తి అయిన తరువాత యధావిధిగా ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్ట్ యధావిధిగా పునరుద్ధరిస్తామని అప్పటి విజయవాడ రైల్వే డివిజనల్ హామీ ఇచ్చారని తెలిపారు. తదనంతరం 3 కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో రైల్వే స్టేషన్ ఆధునీకరణ, ప్లాట్ ఫామ్ విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. పనులు పూర్తయినప్పటికీ రైళ్ల హాల్టును పునరుద్ధరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యధావిధిగా రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టును పునరుద్ధరించ వలసిందిగా దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాధుర్ ను కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొసిరెడ్డి రాజా, గొల్లప్రోలు చరితామృతం పుస్తక రచయిత బొజ్జా ప్రసాద్, పడాల బాలరాజు, పడాల శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## చిట్లూరు పోలింగ్ స్టేషన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్, ఎంపీడీవో



**రామాపురం జూలై 1 ప్రజా జ్యోతి** రామాపురం మండలం చిట్లూరు గ్రామ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జాషువా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించేందుకు నేటితో గడువు ముగియనున్నందున మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎస్ఐఆర్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలనికోరారు. చివరి తేదీ కావడంతో ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే సంబంధిత అధికారులను లేదా బీఎల్ఓలను సంప్రదించి ఫారాలను సమర్పించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మరిడమ్మ అమ్మవారి జాతర క్యూ లైన్లను పరిశీలించిన పెద్దాపురం డీఎస్పీ




**కాకినాడ జిల్లా పెద్దాపురం (ప్రజా జ్యోతి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాడ మాస జాతర మహోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పెద్దాపురం డీఎస్పీ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ తో పాటు పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇన్స్పెక్టర్ మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, జాతర మహోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్యూ లైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా తొక్కిసలాట జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, భక్తులకు స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని సి.ఐ, ఎస్.ఐ లను ఆదేశించారు.

## తలుపులమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 63,99,037



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపును ఘనంగా నిర్వహించారు. గత 44 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 63,99,037 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్, కార్యనిర్వహణాధికారి (ఈఓ) పెన్మెత్స విశ్వనాథ రాజు తెలిపారు. ఈ ఆదాయ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. లెక్కింపులో వచ్చిన మొత్తం ఆదాయంలో నగదు రూపంలో రూ. 60,10,250 రాగా, నాణేల రూపంలో రూ. 3,88,787 లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో ఈ లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని అధికారులు వివరించారు.

## మహిళలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




**బుట్టాయగూడెం జూలై 11(ప్రజాజ్యోతి):-** మహిళా రిజర్వేషన్లపై మోసపూరిత వైఖరి విడిచిపెట్టి మహిళలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య కార్యదర్శి మన్నవ యామిని అన్నారు. జనగణన,డిలిమిటేషన్ షరతులు లేకుండా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలు శనివారం బుట్టాయిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యామిని మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ మహిళా లోకాన్ని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో జనగణన, డీలిమిటేషన్ వంటి ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతూ, ఆచరణలో మాత్రం జనగణన, డీలిమిటేషన్ వంటి సాకులు చూపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని ఆమె ధ్వజమెత్తారు. మహిళల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు, వారి హక్కుల సాధన విషయానికి వచ్చేసరికి కాలయాపన చేస్తూ నయవంచనకు పాల్పడుతున్నారన్నారు. మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలంటూ నినదిస్తూ, తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని ప్రధానమంత్రి మోడీకి పోస్ట్ ద్వారా పంపారు. ఈ కార్యక్రమంలో బుద్దుల ముత్యాలమ్మ, చోడే రమణ, కురసం రామలక్ష్మి, తెల్లం వీరమ్మ, లక్ష్మి, సరియం మంగ, పూనేం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల సాధికారతకు సరస్వతి రత్న ఫౌండేషన్ కృషి అభినందనీయం





**-- తుమ్మల రామస్వామి బాబు**

**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** గ్రామీణ మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సరస్వతి రత్న ఫౌండేషన్ వ్యవస్థపకులు వి. అప్పలరాజు, వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వశక్తి సంకల్పం" కార్యక్రమం ఆదర్శప్రాయమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. శనివారం పిఠాపురం నియోజకవర్గం, యూ. కొత్తపల్లి మండలం, కొండెవరం గ్రామంలోని వి.ఎన్.ఆర్. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో భాగంగా మగ్గం వర్క్ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన వారికి నైపుణ్యాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్లు, మగ్గం వర్క్‌కు అవసరమైన పరికరాలు, మెటీరియల్స్‌ను అందజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు సైకిల్ స్టాండ్‌ను అందజేయడంతో పాటు విద్యలో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్య, మహిళా సాధికారత, ఉపాధి కల్పన వంటి అంశాలపై సరస్వతి రత్న ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా నైపుణ్య శిక్షణ అందించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, యువత, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభం కావడం ఆనందదాయకమని, సమాజంలో సేవాభావంతో పనిచేసే సంస్థలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి రత్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వి. అప్పలరాజు, వెంకటరమణ (బ్యాంక్ మేనేజర్), జట్ల సూరిబాబు (ఎన్ఆర్ఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) పాల్గొన్నారు. అలాగే పాడ ఏపీడీ వసంత మాధవి, యూ. కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రావు అక్షయ్, ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్,డైరెక్టర్ తప్పేట్ల జయకుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ రెహమాతుల్లా,కాకినాడ సిటీ జనసేన నాయకులు నల్లం శ్రీనివాస్, గాది కొండబాబు, గాది గోపి, పుల్ల కొండబాబు, గాది రాజా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతు అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**: ప్రభుత్వ విప్ యనమల దివ్య**

**రాపాక రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ**

**తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం**



**కాకినాడ జిల్లా తుని, (తేటగుంట): (ప్రజా జ్యోతి)** రైతు అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అన్నదాతల ఆత్మగౌరవం కాపాడడంతో పాటు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు వినూత్న ప్రణాళికలు అమలు చేస్తోందని ప్రభుత్వ విఫ్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. శనివారం తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో రాపాక గ్రామానికి చెందిన రైతులకు అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన, తహశీల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య రైతులకు పాస్ పుస్తకాలను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక వ్యవసాయ ప్రణాళికలను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మంతెన గంగాధర్, గంధం బాబ్జీ, ఉండా రాము, గంతగోరి సత్యనారాయణ, గంట్ల సత్యనారాయణ, కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే మండల తెలుగు రైతు అధ్యక్షుడు సుర్ల బోడయ్య, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తమరాన వరలక్ష్మీతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది మరియు రాపాక గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యులు గడికోట మోహన్ రెడ్డి 82వ జన్మదిన శుభాకాంక్షలు

**దిన్నెపాడు యువ నాయకులు దిన్నేపాటి గజేంద్ర రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి జూలై,11(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండల దిన్నెపాడు గ్రామం ఇంచార్జ్ దిన్నేపాటి గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి, గ్రామ సర్పంచ్‌గా ప్రారంభమైన మీ ప్రజా ప్రస్థానం సమితి అధ్యక్షుడిగా, అనంతరం లక్కిరెడ్డిపల్లి శాసనసభ్యుడిగా ఎదిగి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన నాయకుడిగా నిలిచారు. వెలిగల్లు ప్రాజెక్ట్ వంటి ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడంలో మీ పాత్ర చిరస్మరణీయం. రైతు సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి, ప్రాంత అభివృద్ధి కోసం చేసిన మీ సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. ప్రజల ప్రేమాభిమానాలు, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంట ఉండాలని, మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా మరెన్నో సంవత్సరాలు ప్రజలకు మార్గదర్శకులుగా, ఆశీర్వాదంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూనీ గజేంద్ర రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిన్నెపాడు గ్రామం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంకపాకల పాఠశాలలో 8,9,10 తరగతులను కొనసాగించాలని ఎమ్మెల్యే కీ వినతి

**లేకుంటే డ్రాప్ ఔట్స్ పెరిగే అవకాశం ఉంది :ధర్ముల రమేష్**



**వేలేరుపాడు : 11 జూలై వేలేరుపాడు: ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** కోయిదా ఆశ్రమ బాలుర పాఠశాలలో 8,9,10 తరగతులను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ శనివారం నాడు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో వేలేరుపాడు సీపీఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి వేలేరుపాడు మండలానికి సంబంధించిన కోయిదా ఆశ్రమ బాలుర పాఠశాల లంకపాకల గ్రామంలో కొనసాగుతుందని గుర్తు చేశారు. ఈ పాఠశాల 1963 నుండి ఎంతోమంది ఆదివాసి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిందని గుర్తు చేశారన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు రేషలైజేషన్ పేరుతో తరగతులు కుదింపు చేయడం ద్వారా విద్యార్థులు,వారి యొక్క తల్లిదండ్రులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ చర్యల వల్ల విద్యార్థుల డ్రాఫౌట్స్ పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, సమస్యల పట్ల ఎమ్మెల్యే కీ దరఖాస్తును అందచేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ నేను ఖచ్చితంగా ఉన్నతాది కారులతో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమం లో కారం వెంకట్రావు,కుంజా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం దేవస్థానానికి లాప్టాప్ అందజేసిన భక్తుడు



**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** కర్నూల్ జిల్లా, కృష్ణగిరి మండలం, పుట్లూరు గ్రామ నివాసి అయినా ఈశ్వర్ రెడ్డి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థాన ఐటీ విభాగమునకు అవసరం అయినా, రూ 90,000/- లు విలువ హెచ్ పి కంపెనీకి చెందిన లాప్టాప్ ను బెంగళూరు పట్టణం నందు, దేవస్థాన ప్రధాన అర్చకులు, సామ వేదపండితులు, మరియు సహాయ కార్యనిర్వహణా ధికారి వారికి అందజేయుట జరిగినది.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి



**నందవరం జులై 11(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి. నందవరం మండలంలోని కేంద్రంలో ఘనంగా ఓ పండుగ వాతావరణంలా నిర్వహించారు. గ్రామ ప్రజలు యువత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ముందుగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఎమ్మెల్యే బీవీ భారీ ర్యాలీలో పాల్గొంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక కార్యక్రమాల నడుమ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు అణగారిన వర్గాల సాధికారతకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని, అందరివాడని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, అవకా శాలు కల్పించే శక్తివంతమైన పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి మరియు ప్రతి వర్గం సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, డాక్టర్ అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణ దిశగా ప్రజలందరూ కలిసి ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్,కురువ మల్లయ్య, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్ర శేఖర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి, మార్కెట్ యార్డు డైరెక్టర్, డిసేబుల్డ్ వెల్ఫేర్ మల్లెల ట్రస్ట్ అధినేత, టీడీపీ మండల అధ్యక్షులు అధ్యక్షులు కాసిం వలి, నాయకులు, కార్యకర్తలు, నందవరం మండలం మరియు వివిధ గ్రామాల ఎస్సీ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టేకులబోరు నిర్వాసితులకు ఊరట

**సాంకేతిక లోపం సవరణతో అర్హులకు పునరావాస ప్రయోజనాల అవకాశం**

**ఈ నెల 13 నుంచి వ్యక్తిగత దరఖాస్తుల స్వీకరణ**

**కూనవరం, జూలై 11 (ప్రజాజ్యోతి):** పోలవరం సాగునీటి ప్రాజెక్టు పరిధిలోని కూనవరం మండలం టేకులబోరు గ్రామ నిర్వాసిత కుటుంబాలకు ఊరట లభించింది. సాంకేతిక లోపం కారణంగా పునరావాసం, పునర్ స్థాపన ప్రయోజనాలు పొందలేకపోయిన అర్హులకు మరో అవకాశం కల్పిస్తూ ఈ నెల 13వ తేదీ నుంచి వ్యక్తిగత దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చింతూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ ఐఏఎస్ తెలిపారు. చింతూరు విభాగం మొదటి దశ--బి పరిధిలోని 41.15 ఎత్తు రేఖలో ఉన్న 32 గ్రామాలకు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించారు. ఇందులో ప్రతి గ్రామానికి గృహ నిర్మాణాల ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీనే వయస్సు నిర్ధారణకు ఆధార తేదీగా నిర్ణయించారు. అయితే టేకులబోరు గ్రామానికి సంబంధించిన వివరాల్లో సాంకేతిక లోపం కారణంగా ఆధార తేదీ పొరపాటున 2022 మార్చి 10గా నమోదైంది. వాస్తవానికి 2022 అక్టోబరు 10నే సరైన ఆధార తేదీ కావడంతో, ఆ రోజు నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పలువురు నిర్వాసితులు పునరావాస ప్రయోజనాలకు దూరమయ్యారు. ఈ విషయాన్ని బాధితులు సంబంధిత అధికారులు, చింతూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఉన్నతాధికారులతో సంప్రదించి సాంకేతిక లోపాన్ని సరిచేయించారు. దీంతో టేకులబోరు గ్రామానికి మొదటి నుంచే అమలులో ఉన్న 2022 అక్టోబరు 10 ఆధార తేదీని యథాతథంగా పునరుద్ధరించారు. ఇది ఆధార తేదీలో మార్పు కాదని, సాంకేతిక లోపాన్ని మాత్రమే సవరించినట్లు అధికారులు స్పష్టం చేశారు. 2022 అక్టోబరు 10 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన నిర్వాసిత కుటుంబ సభ్యులు ఈ నెల 13వ తేదీ నుంచి చింతూరులోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో వ్యక్తిగత దరఖాస్తులు సమర్పించవచ్చు. జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి ఉత్తీర్ణత ధ్రువపత్రం లేదా వయస్సు నిర్ధారించే ఇతర ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను జతపరచాలని అధికారులు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హతను నిర్ధారించిన అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ప్రాజెక్టు అధికారి వెల్లడించారు.




# విలువైన పంట భూముల్లో విద్యుత్ హై వోల్టేజ్ లైన్ అలైన్మెంట్ మార్చాలి






## : ఏపీ రైతు సంఘం

**సీకే దిన్నె, ప్రజాజ్యోతి జూలై 11:** కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ప్రతిపాదించిన 765 కేవీ విద్యుత్ హై వోల్టేజ్ లైన్ కారణంగా విలువైన పంట భూముల రైతులు తీవ్రంగా నష్టపోతారని, వెంటనే లైన్ అలైన్మెంట్‌ను మార్చాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ పవర్ గ్రిడ్ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, హై వోల్టేజ్ లైన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, స్టెరిలైట్ యాజమాన్యం వారి అభిప్రాయాలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రత్యామ్నాయ మార్గాలను రైతులు సూచించి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. గుళ్లు, గోపురాలు, పాఠశాలలు, గ్రామాలు, సారవంతమైన వ్యవసాయ భూముల మీదుగా హై వోల్టేజ్ లైన్ వేయడం వల్ల భూముల మార్కెట్ విలువ తగ్గడంతో పాటు రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు. వెంటనే అలైన్మెంట్ మార్చకపోతే రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల భూముల్లో బలవంతంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. అనంతరం పవర్ గ్రిడ్ అధికారులకు రైతు సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, మండల నాయకులు చిన్న సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాధిత రైతులు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఫీ, నాగమల్లారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు పంటలపై అధిగమించడం

**-డా కే రాఘవేంద్ర చౌదరి**

**ఎమ్మిగనూరు జులై 11(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రస్తుత ఎల్లినో ప్రభావం నుండి రైతులకు తగు సూచనలు ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె రాఘవేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కర్నూలు జిల్లాలో జూన్ 1 నుండి జూన్ 30 వరకు సుమారు 1,30,000 హెక్టార్లలో పత్తి పంట, అలాగే 28,000 హెక్టార్లలో ఇతర పంటలు సాగు చేయడం జరిగింది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ పంటల్లో తేమ సంరక్షణ చర్యలు చేపట్టడం అత్యంత అవసరం. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తి రైతులకు ముఖ్య సూచనలు: ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు మరియు గత 15 రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల కర్నూలు జిల్లాలో పత్తి సహా పలు పంటలు తీవ్ర తేమ ఒత్తిడికి గురవుతున్నాయి. ఆకాశం మేఘావృతంగా ఉండటం, నైరుతి దిశ నుంచి గంటకు 9--10 కి.మీ. వేగంతో గాలులు వీయడం, ఉష్ణోగ్రతలు 35ళీజ కంటే ఎక్కువగా నమోదవుతుండటంతో మొక్కలు మరియు నేలలోని తేమ వేగంగా ఆవిరైపోతోంది. రోజుకు సుమారు 5 మి.మీ. చొప్పున తేమ ఆవిరైపోవడాన్ని ఎవాపో్ట్రాన్స్పిరేషన్ అంటారు. గత 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో సుమారు 75 మి.మీ.కు పైగా తేమ నష్టపోయింది. దీనివల్ల మొక్కలు గిడసబారడం, ఆకులు ఎర్రబడడం, వేర్ల పెరుగుదల తగ్గడం, చివరకు ఎండతెగులు లక్షణాలు కనిపిస్తున్నాయి.




**తేమ సంరక్షణ కోసం:**

- పొటాషియం నైట్రేట్ (13:0:45) 5 గ్రాములు/లీటర్ నీటికి లేదా
- 19:19:19 నీటిలో కరిగే ఎరువు 5 గ్రాములు/లీటర్ నీటికి లేదా
- నానో యూరియా 500 మి.లీ./ఎకరానికి (సిఫార్సు మేరకు) పిచికారీ చేయాలి. దీని వల్ల మొక్కలకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు తేమ ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరుగుతుంది.

**పురుగుల నివారణ:**

వర్షాభావ పరిస్థితుల్లో తామరపురుగు, పచ్చదోమ, తెల్లదోమ ఉధృతి పెరిగే అవకాశం ఉంది.

- ముందస్తు నివారణగా వేపనూనె 5 మి.లీ./లీటర్ నీటికి లేదా 10,000 జూజూఎ అజాడిరాక్టిన్ 1 మి.లీ./లీటర్ నీటికి పిచికారీ చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే థియామెథోక్సామ్ 0.25 గ్రాములు/లీటర్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ./లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**గులాబీ పురుగు పర్యవేక్షణ కోసం:**

పత్తి పొలంలో ప్రతి ఎకరానికి 10 ఫెరోమోన్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని నిరంతరం గమనిస్తూ అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలి. ఈ సూచనలను పాటించడం ద్వారా ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పత్తి పంటను తేమ ఒత్తిడి మరియు పురుగుల బారి నుంచి గణనీయంగా రక్షించుకోవచ్చు.

నీటి వనరులు అందుబాటులో ఉన్న రైతులు డ్రిప్ లేదా స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా రక్షక తడులు అందించాలి. ఈ పద్ధతుల వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణానికి సాగునీరు అందించవచ్చు. అలాగే నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, పంటకు వేసిన ఎరువులు కూడా సమర్థవంతంగా ఉపయోగపడతాయి. ఫలితంగా మొక్కలు తేమ ఒత్తిడిని తట్టుకుని మంచి ఎదుగుదల సాధిస్తాయిని తెలిపారు.

## శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం

**అమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీ విజయలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ అధినేత కూన భరత్ విజయ్ లక్ష్మీనగర్‌లో చిక్కోలు చేయూత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్మశాన వాటికలో దహనపరిచే గ్రిల్ పనుల నిమిత్తం రూ.1 లక్షల చెక్కును కమిటీ అధ్యక్షులు వి గోపీకృష్ణ కు అందజేశారు. ఈ విరాళాన్ని ఆయన తన అమ్మమ్మ, తాతయ్యలైన తమ్మినైన సీతారామను జాచారులు విజయలక్ష్మి జ్ఞాపకార్థంగా అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ హితార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అందరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. విరాళం అందించిన కూన భారత్ విజయ్ ను చిక్కోలు చేయూత కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి ,శ్మశాన వాటిక అభివృద్ధికి అందించిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు మరో 5 రోజులే గడువు

**- ఎస్. ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతీ ఓటరు భాగస్వామ్యులు కావాలి**

**- అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు కావాలి**

**- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు మరో 5 రోజులే గడువు ఉందని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయ లక్ష్మీ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్. ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతీ ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని అన్నారు. ఈ నెల 14 వ తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులకు ఎమ్యూనరేషన్ ఫామ్ ను సమర్పించాలని తెలిపారు. ఎవరైనా బి.ఎల్. ఓ లను కావలేకపోయినా లేక ఫారం అందకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ ఓటరు వెబ్ సైట్ లో ఆన్లైన్ లో ఎన్యూమరేషన్ ఫారాన్ని సులభంగా పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఇంటి నుండే పూర్తి చేసే ఈ ప్రక్రియను అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతీ పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా గడువు పూర్తయ్యేలోగా ఓటరు జాబితాలో నమోదు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించాలి



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** డిమాండ్.అన్నవరం: కాకినాడ జిల్లా, శంకవరం మండలం, అన్నవరంలో సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న సత్యదేవ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల నందు పేద,మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రారంభించినటువంటి మధ్యాహ్నం భోజన పథకాన్ని పునః ప్రారంభించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంగా సూరిబాబు మాట్లాడుతూ సత్యదేవ జూనియర్, డిగ్రీ కళాశాల నందు సుమారు 500 మంది విద్యార్థులు పైగా పేద, మధ్య తరగతి విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని, అటువంటి పేద విద్యార్థులు, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చేవారు ఉదయాన్నే ఆర్టీసీ బస్సులు రావడం వల్ల భోజనం తెచ్చుకోవడానికి వీలుకాక ఆకలితో ఉండిపోతున్నారని, అటువంటి విద్యార్థులకు ఆకలి తీర్చే విధంగా ఉన్నటువంటి సత్యదేవుని అన్నప్రసాదం పథకాన్ని ఆపివేయడం పేద విద్యార్థులు పొట్ట కొట్టే విధంగా ఉందని, తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పున: ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఉదయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జూనియర్, డిగ్రీ కళాశాల కమిటీ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం వివాదాలు లేని భూములను మాత్రమే సేకరించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్-**




**బుట్టాయగూడెం జూలై 11(ప్రజాజ్యోతి):-** పోలవరం ప్రాజెక్టు పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కోసం సేకరిస్తున్న భూముల్లో ఎలాంటి వివాదాలు లేని భూములను మాత్రమే తీసుకోవాలని ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య భూ వివాదాలు నడుస్తున్న ప్రాంతాలలో అధికారుల జోక్యం సరికాదని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం హైకోర్టు పరిధిలో వివాదాల్లో ఉన్న భూములను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిధిలోకి తీసుకోవద్దని, అలాంటి భూములను తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతం గందరగోళానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. వివాద రహిత భూములను మాత్రమే సేకరించి, బాధితులకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. అదేవిధంగా మన్యం ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితిపై కృష్ణ చైతన్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఏజెన్సీలోని పల్లెలు విష జ్వరాల బారిన పడ్డాయని ఆయన పేర్కొన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో మంచాన పడుతున్నారని తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. బాధితుల కోసం వెంటనే అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామగ్రామానా స్పెషల్ మెడికల్ క్యాంపులు (వైద్య శిబిరాలు) ఏర్పాటు చేసి జ్వరాల నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోలవరం నియోజవర్గ సిపిఐ కార్యదర్శి కారం ధారయ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శులు బేతి కిషోర్, కొప్పుల నాగరాజు, సిపిఐ కార్యకర్తలు తెల్లం మునేశ్వరరావు, ఎం మల్లేశ్వరరావు, ఎం జోసఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

## “పిల్లల మధ్య సరైన వ్యవధి పాటిద్దాం -- తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడదాం”



**గుంతకల్లు, జూలై 11 (ప్రజా జ్యోతి):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు గుంతకల్లు ఏరియా ఆసుపత్రి లో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యుల ఆధ్వర్యం లో “పిల్లల మధ్య సరైన వ్యవధి పాటిద్దాం -- తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడదాం” అనే నినాదంతో చేపట్టిన ఈ ర్యాలీని మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ అజేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా తల్లి, శిశు మరణాల రేటును తగ్గించవ చ్చని తెలిపారు. పిల్లల మధ్య కనీసం మూడు సంవత్సరాల వ్యవధి ఉండడం వల్ల తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శిశువులు ఆరోగ్యంగా ఎదిగే అవకాశాలు పెరుగుతా యని పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి జనాభా నియంత్రణ కార్యక్రమాలు ఎంతో అవసరమని వివరించారు. వైద్యుడు డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుటుంబ నియంత్రణకు సంబంధించిన తాత్కాలిక శాశ్వత పద్ధతులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులైన దంపతు లు వైద్యుల సూచనల మేరకు తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించా లని సూచించారు. ర్యాలీలో శ్రీ పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది “పిల్లల మధ్య సరైన వ్యవధి తల్లి, శిశు ఆరోగ్యానికి రక్షణ”, “చిన్న కుటుంబం సంతోషకరమైన కుటుంబం”, “ఆరోగ్యవంతమైన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డ” వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్ర, వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ రాఘవేంద్ర, జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు వేణుగోపాల్, సత్యనారాయణ, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఎంఓ అసిస్టెంట్ రియాజ్, నర్సింగ్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, శ్రీ పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరువు రక్కసిపై వినూత్న పోరాటం





## వర్షం కోసం మహిళల వింత మొక్కు...!

**హోళగుంద, జూలై 11, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆకాశం వైపు మొఖం చూసి అలిసిపోయిన అన్నదాతలు, కరవు కోరల్లో చిక్కుకున్న గ్రామాలు.. వర్షం కోసం ఇప్పుడు సరికొత్త, వినూత్న పోరాటానికి దిగాయి. వరుణ దేవుడి కరుణ కోసం ఎండనక, వాననక ఎన్నో పూజలు చేసినా ఫలితం లేకపోవడంతో, స్థానిక మహిళలు ఒక విభిన్నమైన పంథాను ఎంచుకున్నారు. వాన దేవుడి మనసు కరిగించేందుకు మహిళలంతా కలిసి భిక్షాటన (అడుక్కోవడం) చేపట్టడం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**వీధుల్లో తిరుగుతూ భిక్షాటన**

సాధారణంగా పూజలు, హోమాలు చేయడం చూస్తుంటాం. కానీ ఇక్కడి మహిళలు తమ అహాన్ని పక్కన పెట్టి, ఊరి బాగు కోసం, పంటలు పండటం కోసం చేతుల్లో జోలె పట్టి వీధి వీధినా తిరిగారు. “వాన దేవుడా కరుణించు.. మా ఊరిని రక్షించు” అంటూ ఇళ్ల ముందు నిలబడి భిక్షాటన చేశారు. గ్రామస్థులు కూడా భక్తితో, భావోద్వేగంతో మహిళల జోలెలో బియ్యం, డబ్బులు, కానుకలు వేశారు. ఇలా భిక్షాటన ద్వారా సేకరించిన మొత్తాన్ని దైవ కార్యానికి ఉపయోగించాలని వారు నిర్ణయించారు.

**కావాలి పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

భిక్షాటన ద్వారా సేకరించిన బియ్యం, కానుకలతో మహిళలు నేరుగా స్థానిక ప్రసిద్ధ కావాలి పెద్దమ్మ దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

**సామూహిక ప్రార్థనలు:**

గ్రామం సుభిక్షంగా ఉండాలని, కాలం కాని కాలంలో వస్తున్న కరువు పోవాలని మహిళలంతా ఒకేతాటిపైకి వచ్చి అమ్మవారిని వేడుకున్నారు. భిక్షాటన ద్వారా సేకరించిన బియ్యంతో అమ్మవారికి మహా నైవేద్యం వండి సమర్పించారు.

**కదిలించిన మహిళల ఆవేదన**

ఈ వినూత్న పోరాటం వెనుక ఉన్నది కేవలం నమ్మకం మాత్రమే కాదు, వర్షాలు లేక నీటి కోసం పడుతున్న అల్లాటప్పా కష్టాలు, ఆవేదన. సాంకేతికత ఎంత పెరిగినా, ప్రకృతి కరుణించకపోతే మనిషి మనుగడ సాధ్యం కాదనే నిజాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. మహిళలు చేసిన ఈ ప్రత్యేక పూజలు ఫలించి, త్వరలోనే వానలు కురిసి, నేల తడవాలని, రైతన్నల మొఖాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆశిద్దాం!

## శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపి ణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. “ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత–నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం.. హరీష్ అన్నకే...!!

**సిద్దిపేట :** సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలసిన సందర్భం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది. ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్స్నర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు.

## కిరణ్ కుమార్ కి నివాళి అర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కుటుంబాన్ని సభ్యులను పరామర్శించి ఓదార్చిన మంత్రి**



**రామాపురం జూలై 11 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన దేరింగుల చంద్రయ్య కుమారుడు కిరణ్ కుమార్ అకాల మరణం పట్ల రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కిరణ్ కుమార్ కి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దేరింగుల చంద్రయ్యకు పరామర్శించారు.

## బద్వేల్ టీడీపీ ఇంచార్జ్‌గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 11 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నూతన ఇంచార్జ్‌గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సూర్యనారాయణ రెడ్డిని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడానికి చంద్రబాబు నాయుడు ఈ బాధ్యతలను అప్పగించారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియామకం పట్ల స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఇంచార్జ్ నేతృత్వంలో బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుంటుందని టిడిపి శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, పల్లా శ్రీనివాసరావుకు సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గ నాయకులతో కలిసి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆక్వా రైతులకు అండగా



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల15వ తారీఖున జరగబోయే భీమవరం లో ఆక్వా రైతులు సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ఈ రోజు లినరసాపురం నియోజకవర్గం ఇంచార్జ్,జిల్లా అధ్యక్షులు లిముదునూరి ప్రసాద్ రాజు గారి ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గం ఆక్వా రైతులు తో,ముఖ్య నాయకులు కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా లినరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళికృష్ణం రాజు పి.డి రాజు,ఆక్వా రైతులు,మండల అధ్యక్షులు,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎక్కువమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కౌతాళంలో చెడిపోయిన బోర్లను మరమ్మతులు చేయించండి....

**మండల వైస్ ఎంపీపీ రామలింగేశ్వర స్వామి (బుజ్జిస్వామి)**

**ప్రజలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి....,**



**కౌతాళం, జులై 11 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలోని రాజనగర్ లో ఉన్న చెరువులో రోజు,రోజుకు నీళ్లు తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మండల వైస్ ఎంపీపీ రామలింగేశ్వర స్వామి (బుజ్జిస్వామి) తెలిపారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ రామలింగేశ్వర స్వామి (బుజ్జిస్వామి) మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ప్రజలు త్రాగడానికి నీళ్లు కూడా అందలేని స్థితిలో ఉందని వాపోయారు. ముఖ్యంగా కౌతాళం టౌన్ లోనే దాదాపుగా 29, 30 బోర్లు ఉన్నాయని, ఇందులో 16 మాత్రమే బోర్లు పని చేస్తున్నాయని తెలిపారు. చెడిపోయిన మిగతా బోర్లను కూడా సంబంధించిన అధికారులు మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తతో, తక్షణమే చర్యలు చేపట్టాలని మండల వైస్ ఎంపీపీ రామలింగేశ్వర స్వామి (బుజ్జిస్వామి) అధికారులకు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**రామాపురం జూలై 11 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రామాపురం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో గడికోట మోహన్ రెడ్డి చిత్రాలతో ప్రత్యేక పోస్టర్లు, శుభాకాంక్షల సందేశాలు పంచుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ గడికోట మోహన్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అనేక గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సోషల్ మీడియా పోస్టుల ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ముమ్మిడివరం ఎస్సైని కలిసిన గుర్రాల



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మడివరం నూతన ఎస్సై బి శివకృష్ణ ని కలిసిన అయినవిల్లి మండలం జనసేన పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుర్రాల రాంబాబు వీరితో పాటు జనసేన పార్టీ నాయకులు గ్రామ సదక్ కర్రీ వినోద్ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

## కీలక వడ్డీరేట్లు పెరుగుతాయ్..

**రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్షలపై బొఫా అంచనా**

**డిసెంబర్ నుంచి వడ్డింపులకు అవకాశం**



**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను రాబోయే రెండు ద్రవ్య సమీక్షల్లోనైతే యథాతథంగానే ఉంచవచ్చని, డిసెంబర్ నుంచి మాత్రం పెంపులకు ఆస్కారం ఉందని బ్యాంక్ ఆఫ్ అమెరికా (బొఫా) సెక్యూరిటీస్ అంచనా వేసింది. రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు పెరుగవచ్చని తెలిపింది. దీంతో ఈ ఏడాది ఆఖర్లో రుణాలపై వడ్డీరేట్లూ పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి.

**ద్రవ్యోల్బణం దెబ్బ**

గత ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో ఆర్బీఐ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం విజృంభిస్తుండటమే కారణం. ఇన్నాళ్లు దేశ జీడీపీ వృద్ధిరేటుకు ప్రాధాన్యాన్ని ఇస్తూ వస్తున్న సెంట్రల్ బ్యాంక్.. ఇకపై ధరల అదుపునకే పెద్దపీట వేయవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇందుకు బొఫా తాజా అంచనా సైతం అద్దం పడుతున్నది. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఏర్పడిన సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్ని ఎగదోస్తున్న సంగతి విదితమే. దీనికిప్పుడు ఎల్ నినో కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తుండకపోవడం తోడవుతున్నది. దీంతో రాబోయే నెలల్లో రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం గణాంకాలు, ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణం సూచీ బాగానే పెరిగేలా ఉన్నాయి. ఇదే జరిగితే వడ్డీరేట్ల పెంపు ఖాయమన్న విశ్లేషణలే ఉన్నాయి. వర్షాభావ పరిస్థితులతో గ్రామీణ భారతం ఎక్కువగా ప్రభావితం కావచ్చని అంచనాలున్నాయి.

**ప్రధాన రంగాలపై ప్రభావం**

ఆర్బీఐ వడ్డీరేట్లను పెంచితే బ్యాంకులూ రుణాలపై వడ్డీరేట్లను పెంచేస్తాయి. దీనివల్ల కీలక రంగాలకు రుణ సాయం భారమవుతుందని, ఇది చివరకు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయవచ్చని బొఫా హెచ్చరించింది. ఇప్పటికే ఉత్పాదక రంగం ఒత్తిడిలో ఉన్నది. ఈ క్రమంలో పెరిగే వడ్డీరేట్లు నిర్మాణ, ఆటో, కన్జ్యూమర్ గూడ్స్ రంగాల వృద్ధిని అడ్డుకోవచ్చని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ కుంటుపడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గత నెల ద్రవ్య సమీక్షలో.. ఇకపై వడ్డీరేట్ల పెంపులుండవచ్చన్న సంకేతాలు ఆర్బీఐ నుంచి వచ్చినది తెలిసిందే. ఈ క్రమంలో బొఫా అంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.

# ఈక్విటీలు ఆకర్షణీయం..

## మ్యూచువల్ ఫండ్లలోకి భారీగా పెట్టుబడులు

## జూన్‌లో 26% వృద్ధితో రూ.28,973 కోట్లు రాక

**న్యూఢిల్లీ :** ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాలు మదుపరులను ఆకట్టుకుంటున్నాయి. అంతకుముందు నెలతో పోల్చితే గత నెలలో 26 శాతం వృద్ధి చెందాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.28,973 కోట్ల పెట్టుబడులు ఈ స్కీముల్లోకి వచ్చాయని శుక్రవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) వెల్లడించింది. మే నెలలో రూ.22,908 కోట్లు వచ్చినట్టు తెలిపింది. ఈ ఏడాది కనిష్ఠ స్థాయి ఇదే కావడం గమనార్హం. కాగా, జూన్ పెట్టుబడులతో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో ఈక్విటీ ఎంఎఫ్‌లలోకి వచ్చిన మొత్తం పెట్టుబడులు రూ.1.81 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే వ్యవధిలో రూ.1.61 లక్షల కోట్లు రాగా, ఈసారి 12 శాతం పెరిగినట్టైంది. భౌగోళిక-రాజకీయపరంగా నెలకొన్న ఉద్రిక్తకర పరిస్థితులు తగ్గుముఖం పట్టడం కలిసొచ్చిందని యాంఫీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. రిటైల్ మదుపర్లు ఎక్కువగా పెట్టుబడులను పెట్టారని కూడా వివరించింది.

**సిప్‌లలోకి..**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లలోకి జూన్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.31,781 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు నెల రూ.30,954 కోట్లుగా ఉన్నాయి. ఇదిలావుంటే గత నెలలో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నుంచి తరలిపోయిన పెట్టుబడుల విలువ రూ.52,949 కోట్లుగా ఉన్నది. అయితే మే నెలలో రూ.64,131 కోట్లుగా ఉన్నది. ఇక ఇండస్ట్రీ ఆధ్వర్యంలోని ఆస్తులు జూన్ ఆఖరునాటికి రూ.82.22 లక్షల కోట్లుగా ఉన్నాయి. మే నెల చివర్లో రూ.81.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్)లలో పెట్టుబడుల ఉపసంహరణలు జరిగాయి.



అయితే గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్)లలోకి జూన్‌లో పెట్టుబడుల ప్రవాహం కనిపించింది. మే నెలలో రూ.725 కోట్ల పెట్టుబడులు వెనుకకుపోయాయి. ఈ క్రమంలో ఈ ఏడాది ప్రథమార్ధంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి వచ్చిన పెట్టుబడుల విలువ రూ.37,319 కోట్లుగా ఉన్నది. గత ఏడాది జనవరి-జూన్‌లో రూ. 8,021 కోట్లే. ఇక రుణ ఆధారిత పథకాల నుంచి గత నెల రూ.1.09 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. మే నెలలోనూ రూ.96,948 కోట్ల పెట్టుబడులు వెనుకకుపోయిన విషయం తెలిసిందే.

ఈక్విటీ విభాగంలో పెట్టుబడుల తీరిలా..

మిడ్-క్యాప్ ఫండ్లలోకి రూ.6,090 కోట్లు
స్మాల్-క్యాప్ ఫండ్లలోకి రూ.5,602 కోట్లు
ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లలోకి రూ.5,231 కోట్లు
లార్జ్-క్యాప్ ఫండ్లలోకి రూ.2,067 కోట్లు
గోల్డ్-ఈటీఎఫ్‌లలోకి రూ.3,443 కోట్లు

అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు, మార్కెట్ ఒడిదుడుకులున్నప్పటికీ మదుపర్లు పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ముఖ్యంగా జూన్‌లో ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ పథకాలు ఆకర్షణీయంగా మారడానికి రిటైల్ ఇన్వెస్టర్లే కారణం. వారి నుంచి పెట్టుబడులు పెద్ద ఎత్తున జరిగాయి.

## 1.7 కోట్ల ఐటీఆర్ ఫైలింగ్

**న్యూఢిల్లీ :** 2025-26కుగాను ఇప్పటి వరకు 1.7 కోట్ల మంది ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేశారని ఆదాయ పన్ను శాఖ తాజాగా వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీఆర్ 1,2ల దాఖలుకు చివరి రోజు ఈ నెల 31. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 1.7 కోట్ల మంది దాఖలు చేశారని, శుక్రవారం ఒక్కరోజు 10 లక్షల మంది రిటర్నులు దాఖలు చేశారని ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొన్నది. వీరిలో చిన్న, మధ్యస్థాయి ట్యాక్స్‌పేయర్లు అధికంగా ఉన్నారు. రూ.50 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన వారు, వ్యవసాయ ఆదాయం రూ.5 వేల వరకు ఉన్నవారు ఐటీఆర్-1ని, హెచ్‌యూఎఫ్‌లు ఐటీఆర్-2ని దాఖలు చేయాల్సిఉంటుంది.




## డీ-మార్ట్ లాభం 860 కోట్లు

**న్యూఢిల్లీ :** డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.860.44 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.772.81 కోట్ల లాభంతో పోలిస్తే 11.3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14.9 శాతం ఎగబాకి రూ.18,794.53 కోట్లకు చేరుకున్నది. నిర్వహణ ఖర్చులు 15.11 శాతం ఎగబాకి రూ.17,637.17 కోట్లకు చేరుకున్నాయి. కొత్తగా మూడు స్టోర్లను ప్రారంభించడంతో మొత్తం సంఖ్య 503కి చేరుకున్నాయి. ప్రస్తుతం సంస్థ తెలంగాణతోపాటు పలు రాష్ర్టాల్లో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది.

# భారత్ సున్నా..

# ఐదో టీ20లోనూ అయ్యర్‌సేన చిత్తు

## దంచికొట్టిన బట్లర్, బ్రూక్ 4-0తో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్

**సౌతాంప్టన్ :** టీ20 వరల్డ్ చాంపియన్ భారత్‌కు మరో భంగపాటు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో వరుసగా రెండో సిరీస్‌లోనూ జట్టుకు వైట్‌వాష్ తప్పలేదు. ఇంగ్లిష్ గడ్డపై చెత్తాటను కొనసాగించిన టీమిండియా శనివారం రాత్రి జరిగిన ఐదో, ఆఖరి టీ20లో 56 రన్స్ తేడాతో చిత్తుగా ఓడింది. జోస్ బట్లర్ (64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 131) అద్భుత శతకానికి తోడు కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 95 నాటౌట్) విజృంభించడంతో ఆతిథ్య జట్టు సిరీస్‌ను 4-0తో సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ ఇచ్చిన 258 పరుగుల ఛేదనలో భారత్ 201/8 స్కోరుకే పరిమితమై ఓడింది. ఇషాన్ కిషన్ (35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 56), హైదరాబాదీ తిలక్ వర్మ (25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 53) ఫిఫ్టీలు కొట్టినా జట్టుకు ఓటమి తప్పలేదు. వైభవ్ సూర్యవంశీ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చిన సంజూ శాంసన్ (27), కెప్టెన్ అయ్యర్ (28) పోరాడినా.. అభిషేక్ (3), శివమ్ దూబే (14), సూర్యాంశ్ షెడ్గే (7), అక్షర్ (3) చేతులెత్తేయడంతో జట్టుకు పరాభవం తప్పలేదు. సామ్ కరన్ మూడు వికెట్లతో దెబ్బకొట్టాడు. తొలుత బట్లర్, బ్రూక్ రెండో వికెట్‌కు 102 బంతుల్లోనే 233 రన్స్ జోడించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 257/3 స్కోరు చేసింది. భారత బౌలర్లలో శివమ్ దూబే మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు. బట్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, బ్రూక్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి.



## స్పోర్ట్స్

# క్రాంతి కమాల్..

# ఇంగ్లండ్ ధమాల్

**5 వికెట్లతో మెరిసిన యువ పేసర్**

**170 రన్స్‌కే ఆతిథ్య జట్టు ఆలౌట్**

**రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 154/1**



లండన్: క్రికెట్ మక్కా లార్డ్స్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో చారిత్రక టెస్టు మ్యాచ్‌ను భారత అమ్మాయిలు తమ చేతుల్లోకి తీసుకున్నారు. తొలి రోజు బ్యాట్‌తో మెప్పించిన టీమిండియా రెండో రోజు ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. పేసర్ క్రాంతి గౌడ్ (5/37) కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించడంతో ఆతిథ్య జట్టును 170 పరుగులకే కుప్పకూల్చింది. దీంతో భారత్‌కు 115 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఇంగ్లిష్ టీమ్‌లో ఎమీ జోన్స్ (52), కెప్టెన్ నిట్ బ్రంట్ (44), మయా బుషెర్ (23) తప్ప మిగతా వాళ్లు తేలిపోయారు. అలీస్ క్యాప్సీ (9), హెథర్ నైట్ (6) నిరాశపరిచారు. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లండ్ 33 పరుగుల వ్యవధిలోనే చివరి 5 వికెట్లు కోల్పోయింది. క్రాంతికి తోడు సయాలీ సత్ఘరే, స్నేహ్ రాణా చెరో రెండు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. శనివారం ఆట చివరకు 154/1 స్కోరు చేసింది. తన ఫామ్ కొనసాగించిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన (69 బ్యాటింగ్ ) వరుసగా రెండో అర్ధ శతకంతో సత్తా చాటింది. అద్భుతమైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై పైచేయి సాధించిన మంధాన తొలి వికెట్‌కు షెఫాలీ వర్మ (33)తో 88 పరుగులు, రెండో వికెట్‌కు యస్తికా భాటియా (39 బ్యాటింగ్)తో అజేయంగా 66 రన్స్ జోడించి జట్టును బలమైన స్థితిలో నిలిపింది. ప్రస్తుతం భారత్ మొత్తంగా 269 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

# చికిత జట్టుకు రజతం

మాడ్రిడ్: ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4లో భారత ఆర్చర్, తెలంగాణ అమ్మాయి తానిపర్తి చికిత రజతంతో మెరిసింది. చికిత, ఏపీ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ, ప్రీతిక ప్రదీప్‌తో కూడిన మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో ఈ పతకం అందుకుంది. వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన యంగ్‌స్టర్ ప్రీతిక డబుల్ ధమకా మోగించింది. శనివారం జరిగిన కాంపౌండ్ టీమ్ ఫైనల్లో మూడో ర్యాంకర్ భారత్ 228-232తో ప్రపంచ 14వ ర్యాంకర్ కొలంబియా చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో ప్రీతిక ఆరు సార్లు 10 పాయింట్లు సాధించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినప్పటికీ.. సీనియర్ ఆర్చర్లు జ్యోతి సురేఖ, చికిత లయ తప్పడం జట్టు విజయ అవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా స్టార్ ఆర్చర్ సురేఖ మూడు సార్లు మాత్రమే 10 పాయింట్లు కొట్టి నిరాశపరిచింది. వ్యక్తిగత కాంస్య పతక పోరులో ప్రీతిక 145-142తో ప్రపంచ 11వ ర్యాంకర్ హజల్ బురున్ (తుర్కియే)పై గెలిచింది.



# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఱఎవ వీశీఏబశ్రీఫ్ఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# నాదీ అదే బాట

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.


తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.




# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది. 'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,